19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శనివారం 20 డిసెంబరు 2025 | పేజీలు 8




# సంక్షేమం, అభివృద్ధి ఎన్నికల్లో హామీల అమలు

**రాజకీయాలకతీతంగా విద్యారంగంలో సంస్కరణలు - విద్యార్థులకు ఉచితంగా 5,542 సైకిళ్లు పంపిణీ**

**అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి**

బల్లికురవ, మేజర్‌న్యూస్: సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బల్లికురవ మండలంలోని వైదన గ్రామంలో మంత్రి గొట్టిపాటి, సహచర మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామితో కలిసి శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా రూ.73 లక్షలతో ఆధునీకరించిన సాంఘిక, సంక్షేమ బాలుర వసతిగృహాన్ని ప్రారంభించి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. వైదన గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ సైడ్ కాలువలను ప్రారంభించారు. మండల పరిషత్ పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించిన ప్రహరీని ప్రారంభించారు. దాతల సహకారంతో రూ.50 లక్షలతో నిర్మించిన ముస్లిం కమ్యూనిటీ హాలును ప్రజలకు అంకితం



చేశారు. వైదన జిల్లా పరిషత్ పాఠశాలలో 199 మంది విద్యార్థులకు దాతల సహాయంతో ఉచితంగా సైకిళ్లను మంత్రులు అందజేశారు. మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని తెలిపారు. దూరం కారణంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని, అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 5,542 మంది ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులకు దాతలు యస్‌ఆర్‌ఆర్, అసిస్ట్ సేవా సంస్థ నిధులతో సైకిళ్లను ఉచితంగా అందించామని తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా, రాజకీయ నాయకుల పేర్లు, పార్టీ గుర్తులు లేకుండా విద్యార్థులందరికీ యూనిఫారాలు, బ్యాగులు, పుస్తకాలతో పాటు బూట్లు కూడా పంపిణీ చేశామన్నారు. వైదనలో అంగన్‌వాడీ సభ్యులకు మంత్రులు గొట్టిపాటి, స్వామి 5జీ ఫోన్లు పంపిణీ

మిగతా 6లో



# అంగన్‌వాడీ వ్యవస్థలో వేగవంత సేవలు

**సేవల్లో వేగం, పారదర్శకత కోసమే స్మార్ట్‌ఫోన్లు**

**గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ**

**ఐసిడిఎస్ సిబ్బందికి పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ స్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్ : గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, అందులో భాగంగా అంగన్‌వాడీ వ్యవస్థలో ప్రభుత్వం స్మార్ట్ టెక్నాలజీని ప్రవేశపెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో కొండేపి నియోజకవర్గ ఐసిడిఎస్ సిబ్బందికి మంత్రి 5 జీ స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సేవల్లో వేగం, పారదర్శకతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. వీటి సహకారంతో పిల్లల పోషణ, తల్లులు ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు డిజిటల్ వ్యవస్థ దోహదపడుతుంద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58,204

మిగతా 6లో




## బాపట్ల పోలీసులకు రాష్ట్రస్థాయి ఏబిసిడి అవార్డు

# మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

**మహిళలు, ఆడపిల్లలపై లైంగిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు**

**రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ**

**రిమ్స్‌లో నర్సింగ్ హాస్టల్, సఖి సెంటర్, బాలసదన్ తనిఖీ**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో మహిళలు, ఆడపిల్లలపై లైంగికదాడులు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. శుక్రవారం రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లోని నర్సింగ్ హాస్టల్‌ను, సఖివన్ స్టాప్ సెంటర్‌ను, రామ్‌నగర్‌లోని గృహహింస నిరోధక చట్టం కేంద్రాన్ని,

మిగతా 6లో



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖామంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు

# ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**సీఎం పర్యటనలో హామీలు, పనుల పురోగతిపై ఆరా**

**ఆర్టీసీ డిపోకు స్థలం కేటాయింపుపై కలెక్టర్‌ను కోరిన డాక్టర్ లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ జిల్లా కలెక్టర్ పి.రాజబాబును శుక్రవారం



మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిపై చర్చించారు. నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో ఆర్టీసీ డిపో అవసరం ఎంతైనా ఉందని వివరించారు. అందుకు అవసరమైన స్థలం మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే రవాణా మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని ఆర్టీసీ డిపోకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని, అందుకు అవసరమైన స్థల కేటాయింపు అవసరమని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి స్థానిక రెవెన్యూ సిబ్బందితో డిపోకు అనువుగా ఉండే ప్రభుత్వ స్థలాన్ని అన్వేషిస్తామని

మిగతా 6లో



# పంగులూరులో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు

**రాజకీయాలకతీతంగా క్రీడలు: శాప్ ఛైర్మన్ రవినాయుడు**

**ఎస్‌ఆర్‌ఆర్ అకాడమి కోహనూర్ వజ్రం**

**ఖోఖోలో గరటయ్య, సీతారామరెడ్డి సేవలు ఎనలేనివి**

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెలమవారిపాలెంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా గ్రేస్ చారిటబుల్ పబ్లిక్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వితంతువులు, వృద్ధులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ పఠాన్‌బాషాపాల్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు దీనులు, అనాథలకు ఆదరణ కల్పించి, ఆదుకున్న విధంగా తమ ట్రస్టీ తరఫున దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కోటయ్య వృద్ధాశ్రమంలో క్రిస్మస్ వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ బాబు ఆశీస్సులతో, మేధావుల సంఘం అధ్యక్షుడు తేళ్ల రాంబాబు ఆధ్వర్యంలో దండుబాట రోడ్‌లోని కోటయ్య వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి ఘనంగా క్రిస్మస్ కేక్ కట్ కార్యక్రమం జరిగింది. తేళ్ల రాంబాబు మాట్లాడుతూ, క్రిస్మస్ అంటే ప్రేమ, సంతోషం, ఒకరినొకరు ప్రేమతో పలకరించడం అని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొని, పెద్దాయన కరణం బలరాం కృష్ణమూర్తి, కరణం వెంకటేష్ బాబు మరియు వారి కుటుంబానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## విద్యార్థులకు శక్తియాప్‌పై అవగాహన

ఇంకొల్లు మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల డి.ఎస్.పి మోయిన్ సూచనలతో, ఇంకొల్లు సీఐ రమణయ్య ఆధ్వర్యంలో వంకాయలపాడు శ్రీ సాయిరామ స్కూల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు శక్తి యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం, ఈవ్ టీజింగ్, బాల్య వివాహాల నివారణ, గుడ్ టచ్–బ్యాడ్ టచ్, సోషల్ మీడియా ఫేక్ న్యూస్‌లపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం వివరించారు. 100, 112 హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించి సమస్యలు ఎదురైనప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శక్తి బృంద సభ్యులు ఎస్సై ఏ.హరి బాబు,కానిస్టేబుల్: కే. సుబ్బారావు,పాఠశాల కరస్పాండెంట్ తోటకూర విజయబాస్కర్ మరియు ఉపాధ్యాయులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 17వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని 17వ వార్డులో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో సైడ్ డ్రైన్స్‌ను నిర్మిస్తుండగా పనులను పరిశీలించారు. సిసి రోడ్ల కొంతమేర అవసరం ఉండడంతో వాటిని పరిశీలించారు. పలు చోట్ల వీధి లైట్ల ఏర్పాటుకు అధికారులు ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమీషనర్ ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ ఏఈ శ్రీరామ్ మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుబాని, దినకర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మరియు యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాలకొండయ్య స్వయంగా ప్రజల నుండి సమస్యల అర్జీలు స్వీకరించారు. మొత్తం 236 సమస్యల అర్జీలు నమోదయ్యాయి, వీటిలో ఇంటి నిర్మాణం అండ్ స్థలాల కోసం: 86 పింఛన్లు, 140, ఇతర సమస్యలు: 10 అర్జీలు వచ్చాయని తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులకు అర్జీలు పంపి సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అర్జీదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతువరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, కారంపూడి పద్మిని, నాగలక్ష్మి ఉసిరిపాటి సురేష్, మరియు కూటమి నాయకులు వివిధ హోదాల్లో పాల్గొన్నారు.

## ఓన్‌సోర్స్ రెవెన్యూపై శిక్షణ: ఎంపిడిఓ సానికొమ్ము



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు మండల పరిషత్ సమావేశం హాల్లో ఓన్‌సోర్స్ రెవిన్యూపై శుక్రవారం స్టేట్ లెవల్ వర్చువల్ శిక్షణ కార్యక్రమాన్ని వీక్షించినట్లు స్థానిక ఎంపిడిఓ సానికొమ్ము సత్యం తెలియచేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ ఎంపిడిఓ జెసి చెన్నారావు అన్ని గ్రామ పంచాయతీల పిడిఓలతో కలసి గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామ పంచాయతీలు సొంతగా నిధులను సమకూర్చుకోవడానికి కావల్సిన ఏర్పాట్లు, అందుకోసం తీసుకోవల్సిన చర్యలు వాటిపై రాష్ట్ర స్థాయి అధికారులు, మండల స్థాయిలో టిఓటిలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు. వర్చువల్ ట్రైనింగ్ ద్వారా శిక్షణ పొందిన టిఓటిలు తిరిగి గ్రామ పంచాయతీ స్థాయిలోకి వెళ్లి అక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, ప్రజలతో కలసి ఓన్‌సోర్స్ రెవిన్యూపై అవగాహన కల్పించి, నిధులను సమకూర్చుకోవడం, తద్వారా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవడం వీటన్నిటిపైన శిక్షణను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు.

## అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు తప్పవు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఎరువుల దుకాణదారులు అధిక ధరలకు ఎరువులను వెక్కిరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ కే ధనరాజు అన్నారు. భట్టిప్రోలు మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఇందులో ప్రత్యేక ఎరువుల ఎన్‌ఫోర్స్ మెంట్ ఆఫీసరు అయిన బాపట్ల ఏడీఏ కె.ధనరాజ్ ఎరువుల దుకాణాల్లో ఉన్న గ్రౌండ్ బాలన్స్ ను మరియు ఈ పాస్ తో పాటు పోల్చి చూశారు. ఎప్పటి కప్పుడు ఈ పాస్ ను క్లియర్ గా ఉంచుకోవాలని దుకాణాల నిర్వాహకులకు సూచించారు. అంతే కాకుండా ఎరువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకి అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్నీ షాపుల్లో అమ్మకాలు జరిపే ఎరువులకు తప్పనిసరిగా ఫాం "ఓ" ఇన్ క్లూజన్ అయి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది,ఆయా షాపుల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకీకృత కుటుంబ సర్వేకు సహకరించాలి: ఎంపిడివో



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఏకీకృత కుటుంబ సర్వేకు ప్రజలంతా పూర్తి స్థాయిలో సహకరించాలని జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో జున్ను మరియమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి కుటుంబానికి ప్రయోజనం కలిగే విధంగా ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు మంజూరు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18 నుంచి 2026 జనవరి 12 వరకు ఏకీకృత కుటుంబ సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఈ సర్వేలో భాగంగా గ్రామ సచివాలయం సిబ్బంది ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరిస్తారని, ఆ సమయంలో ప్రజలు సహకారం అందించాలని ఆమె కోరారు. పంచాయతీ కార్యదర్శుల తో పాటు గ్రామ సచివాలయంలో పనిచేసే అన్ని శాఖల ఉద్యోగులకు ఈ సర్వేపై శిక్షణ ఇచ్చామని తెలిపారు. కంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు సక్రమంగా అందించాలనే ఉద్దేశంతో ఈ సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుం టున్నామని వివరించారు. ఉద్యోగులు అలస త్వం వహించకుండా అంకితభావంతో ప్రజల తో మమేకమై వారి సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి సంబంధిత వివరాలను పక్కాగా సేకరించి మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తారన్నారు.

## అయ్యప్పస్వామికి రమణారెడ్డి పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అయ్యప్పస్వామి దేవాలయంలో మాల ధరించిన స్వాములకు అందించే చద్ది కార్యక్రమం 27 వ రోజుకు చేరుకొంది. ఈ సందర్భంగా ప్రముఖ ఆక్వా వ్యాపారవేత్త అక్కల రమణారెడ్డి దంపతులు అయ్యప్ప స్వామి, శివపార్వతు లు,గణపతి, దుర్గాదేవి,శ్రీ వెంకటేశ్వర స్వాములకు అష్టోత్తర శతనామ పూజలు,పడిపూజలను చేశారు. అనంతరం స్వాములకు చద్ది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## శాస్త్రవేత్తలతో రైతులు ముఖాముఖి

దర్శి, మేజర్‌న్యూస్: ప్రస్తుత పంటల్లో చీడ పీడలు వాటి యాజమాన్య పద్ధతులు, నివారణ చర్యలపై శాస్త్రవేత్తలతో రైతులు ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా ఆత్మ డైరెక్టర్ రత్న మంజుల ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం వేదికగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా కెవికె హెడ్ డా.జి.రమేష్ మాట్లాడుతూ రైతులు ప్రస్తుత పరిస్థితుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.సిహెచ్ వరప్రసాద్ మాట్లాడుతూ పప్పు శనగ, వరి, మొక్కజొన్న, కంది పంటలపై రైతులకు పలు సలహాలు, సూచనలు తెలియచేశారు. కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, 8 మండలాల వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రకి అభినందనలు మురహరి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ప్రజా నాయకుడు కనిగిరి అభివృద్ధి ప్రదాత, కనిగిరి శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి హనుమంతునిపాడు మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ఎదగాలని, ప్రజల మన్ననలు సంపాదించాలని, తెలుగుదేశం పార్టీకి, ప్రకాశం జిల్లాకు కనిగిరికి మంచి సేవకుడిగా పేరు పొందాలని తెలియచేశారు.



## కెరీర్ ఫెస్ట్‌లో విద్యార్థుల ఉత్తేజం

కర్లపాలెం, మేజర్ న్యూస్. కెరీర్ ఫెస్ట్ కార్యక్రమాలు పాల్గొనడం ద్వారా విద్యార్థులలో ఆనందం,ఉత్తేజం వెల్లివిరిసిందని ప్రధానోపాధ్యాయులు పత్తిపాటి సుభాషిణి అన్నారు. కర్లపాలెం మండలం పెదగోల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 4 రోజుల కెరీర్ ఫెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. మాటా మంతి,క్విజ్ చిత్రలేఖనం, ఇంటర్వ్యూ కార్యక్రమాలను విద్యార్థులచే నిర్వహించారు .విద్యార్థులు ప్రదర్శించిన చిత్రలేకణాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పత్తిపాటి సుభాషిణి మాట్లాడుతూ పై నాలుగు కార్యక్రమాలతో విద్యార్థులలో ఆనందం అంబరాన్ని అంటిందన్నారు. చిత్రలేఖనం రచిస్తున్నప్పుడు, ఇంటర్వ్యూలో పాల్గొన్నప్పుడు, క్విజ్ లో పాల్గొన్నప్పుడు మాటా –మంతి కార్యక్రమంలోను పాల్గొనడం ద్వారా ఈ నాలుగు రోజుల లోను ఎనిమిది, తొమ్మిది తరగతుల విద్యార్థులలో ఒక నూతన ఉత్తేజం కలిగిందన్నారు. ఉపాధ్యాయులు మల్లికార్జున రెడ్డి, శ్రీనివాసరావు, బాపూజీ రెడ్డి, ఆదంబి, హేమలత ,వెంకటేష్, నాగరాజు,దత్తు పాల్గొన్నారు.



## బాలికల హాస్టల్ సమస్యలపై తహసీల్దార్‌కు ఎస్ఎఫ్ఐ వినతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలోని ఎస్సీ బాలికల హాస్టల్‌కు కొత్త భవనాన్ని కేటాయించడం జరిగింది. బిల్డింగ్ యొక్క పనులు 10% మాత్రమే పూర్తి అయ్యాయి. వచ్చే ఏకాడమిక్ ఇయర్‌కి కూడా పూర్తి అయ్యే అవకాశం తక్కువ ఉండటంతో వారికి వేరొక ఆల్టనేటివ్ బిల్డింగ్‌ను కేటాయించడం జరిగింది. ఆ బిల్డింగ్‌ను ఎస్ఎఫ్ఐ టీం సందర్శించడం జరిగింది. అంతే కాకుండా అక్కడ ఉండే పిల్లలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. కేటాయించిన ఆ బిల్డింగ్ లో వాష్ రూమ్స్ శుభ్రంగా లేకపోవడం,ఫుడ్ విషయంలో నాన్యతా లోపాలు ఉండటం తరచూ జరుగుతుంటాయి అని పిల్లలతో మాట్లాడి తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చీమకుర్తి మండల తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్యకు గారికి %వాఖీ×% చీమకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి దేవరాజు, మండల నాయకులు ఈ.శ్రీకాంత్, బెల్లిగ్రామ్, సాయి, రనబీర్ పాల్గొన్నారు.

## పుల్లలచెరువు ఎంపిడివోగా మరియదాసు బాధ్యతల స్వీకరణ




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండల ఎంపీడీవోగా పనిచేసిన వి.సంజీవరావు డెప్యుటేషన్‌పై డ్వామా ఒంగోలుకు వెళ్లిన నేపథ్యంలో,ఆయన స్థానంలో పుల్లలచెరువు మండల పరిపాలనాధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎం.మరియదాసును ఎంపీడీవో (ఎఫ్ఏసి)గా నియమించారు. ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎం.మరియదాసు యర్రగొండ పాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పరిపాలన మరింత సమర్ధ వంతంగా కొనసాగించేందుకు సహకారం అందించాలని చర్చించినట్లు సమాచారం.మండల స్థాయిలో కొనసాగు తున్న అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతా యని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని నూతన ఎంపీడీవో ఎం.మరియదాసు తెలిపారు.

## నేడు చీమకుర్తిలో (ఓఎస్ఆర్)పై ఒక్కరోజు శిక్షణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో 20వ తేది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ట్రైనింగ్ ఆన్ స్ట్రాటెజిస్ ఫర్ ఇంప్రూవింగ్ ఓన్ సోర్స్ రెవిన్యూస్ (ఓ.ఎస్.ఆర్.)అఫ్ గ్రామ పంచాయత్ ఆపగ్రేడింగ్ టెక్నాలజీస్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, శిక్షణ కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో జిఎస్‌డబ్ల్యూఎస్ అందరూ పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వే అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, శిక్షణకు వచ్చే వారందరూ ఆధార్ కార్డు, ఆధార్ లింక్ అయినా ఫోనును తీసుకొని రావాల్సి ఉంటుందని చీమకుర్తి ఎంపీడీవో కె. రాఘువేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

# అంగన్వాడీలకు 5జి స్మార్ట్‌ఫోన్లు పంపిణీ


### ప్రజాదర్బార్‌లో ప్రజా సమస్యలకు స్పందన



పుల్లలచెరువు, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు మరింత బలం చేకూర్చే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. యర్రగొండపాలెం ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడీ ఉద్యోగస్తులకు 5జి స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి యర్రగొండ పాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై అంగన్వాడీ ఉద్యోగస్తులకు స్మార్ట్‌ఫోన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థ గ్రామీణ సంక్షేమానికి పునాది లాంటిదని పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యా అంశాలతో పాటు గర్భిణీలు, బాలింతలకు అందే సేవల్లో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.5జి స్మార్ట్‌ఫోన్లతో డేటా నమోదు, పర్యవేక్షణ, ప్రభుత్వ పథకాల అమలు వేగ వంతమవుతా యని క్షేత్రస్థాయిలో పారదర్శకత పెరుగు తుందని తెలిపారు. అనంతరం ఆయన ప్రజాదర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ప్రజలు నుంచి పలు సమస్యలపై వినతులను స్వీకరించారు.ప్రతి సమస్యను గమనించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి దశల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వ దృష్టిని తీసుకువచ్చేందుకే ప్రజా దర్బార్ ఉపయోగపడుతుందని సమస్యలు చెప్పుకునేందుకు ఇలాంటి వేదికలు ప్రజలకు ఎంతో ఉపయుక్తమని ఎరిక్షన్‌బాబు తెలిపారు.ప్రజలతో నిరంతరం సంబంధం కొనసాగిస్తూ, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగలరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, సిడిపిఒ హేమలత,కార్యాలయ అధికారులు,స్థానిక టీడీపీ నాయకులు అంగన్వాడీ ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సురక్షితనీటితో ఆరోగ్యవంతం: ఎంపిడివో

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ప్రజలు సురక్షితమైన తాగునీరు తీసుకుంటే మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారని యంపీడిఓ వి.ప్రతాప్‌రెడ్డి అన్నారు. జల సురక్ష మాసం సందర్భంగా శుక్రవారం మండలంలోని చెర్లోపల్లె పంచాయతీలో సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి(మండల తెలుగుయువత అధ్యక్షుడు) జలసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో తాగునీటి ట్యాంకులు కుళాయిలు పరిసరాలను పరిశుభ్రంచేసి చెత్తాచెదారం లేకుండా తొలగించి బ్లీచింగ్ చల్లించారు.అనంతరం ర్యాలీ నిర్వహించి జలసురక్ష నీటివనరులపై గ్రామస్థులకు అవగాహన కల్పించి ప్రతిఒక్కరు సురక్షితమైన నీటిని తాగాలని సురక్షిత నీటితో మంచి ఆరోగ్యవంతంగా ఉంటారని అదేవిధంగా ట్యాంకులు, రహదారులు, తాగునీటి బోరు మోటార్లు కుళాయిలు వద్ద పిచ్చి




మొక్కలు చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ కె.ఆర్.వెంకటస్వామి,కార్యదర్శి శ్రీహరి, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్,క్లాప్ మిత్రలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాల మహానాడు కమిటీ సభ్యులు ఎన్నిక ఏకగ్రీవం





గిద్దలూరు,మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గం కమిటీ ఏర్పాటు కొరకు మాల ఉద్యోగుల జేఏసీ మాల మహానాడు కమిటీ, ఉమ్మడి ప్రకాశం జిల్లా కెవిపిఎస్ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యుడు పరదేశి రాజశేఖర్ అధ్యక్షత వహించారు. గిద్దలూరు మండల మాల మహానాడు అధ్యక్షునిగా పరదేశి శ్రీనివాసులు ఎన్నుకోబడియున్నారు. ఉపాధ్యక్షులుగా బి.దాసు టెంట్ హౌస్, జీడిపల్లి యోహానురాజు, సిహెచ్ నరసింహులు (రాబర్ట్) ఎన్నుకోబడ్డారు. కార్యదర్శిలుగా ఏసురత్నం, లొక్కు రమేష్, జి.ఓబులు, ఎం.నెమలిగుండం, ఎస్.బర్నాబాస్, బైళ్ళ దేవదాస్, పి.ప్రతాప్, బి.కృష్ణ, యామా సంజీవయ్య, పి.సుధీర్, ఎం.రాజశేఖర్, బి.నరసింహులు, ఉద్యోగ సంఘాల జేఏసీ సభ్యులు జి .శామ్యూల్ రాజు, పి.కృపారక్షణ్, వై.నరసింహులు, పవన్ కుమార్ లీగల్ సలహాదారులు పరదేశి నిరంజన్ కుమార్, కడియం సాంబశివుడు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సైను కలిసిన టిడిపి మైనార్టీ నాయకుడు ఎస్‌కె మంజూర్

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ వెంకట రమణయ్యను మైనార్టీ నాయకుడు షేక్ మంజూర్ శుక్రవారం కలిసి అభినందనలు




తెలిపారు. అనంతరం ఎస్సైని శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.



## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఒంగోలులో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో జడ్పిహెచ్ఎస్ వేముల పాఠశాల 8వ తరగతి విద్యార్థిని బాల ప్రియాంక సస్టైనబుల్ అగ్రికల్చర్ విభాగంలో ప్రదర్శించిన మల్టీ టాస్కింగ్ మిషన్ ప్రదర్శన జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైటన్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుంపుల టాన్య, మండల విద్యాశాఖాధికారి షేక్ కాలేషా వలి తెలియచేశారు. విద్యార్థినీ బాల ప్రియాంకను ప్రోత్సహించి గైడ్ టీచర్ కాకి స్వర్ణలతను వారిరువురు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా బహుమతిని సాధించి ముండ్లమూరు మండలానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని వారు అభిలాషించారు.

## మిరప పంటను సందర్శించిన ఉద్యాన శాఖ అధికారి శ్వేత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఉద్యానశాఖ అధికారి శ్వేత గిద్దలూరు మండలంలోని వెంగలరెడ్డిపల్లి గ్రామంలో ని మిరప పంటను సందర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెనాయుడు మరియు ఉద్యానశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు తామర పురుగు, మిగతా రసంపీల్చే పురుగుల నివారణకు మిరపసాగులో ఉన్న అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ హనుమంత రెడ్డి, రైతులు ఉన్నారు.

## తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ

టంగుటూరు, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీ ద్వారా వచ్చే తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు ఆర్‌డబ్ల్యుయస్ ఏఈ చేజర్ల వెంకటేశ్వరరావు తెలిపారు. జల సురక్ష మాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఆలకూరపాడులోని తాగునీరు నిలువ చేసుకునే సంపు శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించినట్లు తెలిపారు. మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలో తాగునీటి సంపు, వాటర్‌ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేయించి ప్రజలకు తాగునీరు సరఫరాలో పరిశుభ్రంగా ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లో జల సురక్ష మాసం సందర్భంగా వాటర్ ట్యాంకులు, సంపులు శుభ్రం చేయిం పరిశుభ్రంగా ఉంచినట్లు ఆర్‌డబ్ల్యుయస్ ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | BAPATLA బాపట్ల

# అంగన్‌వాడీలకు 5జి ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి



మార్టూరు, మేజర్‌న్యూస్:అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో అంగన్వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్ ఫోన్లు అందించే కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి స్వయంగా అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలకు, ప్రాజెక్టు ఆఫీసర్లకు 5జి మొబైల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. డిజిటల్ సాంకేతికతతో అంగన్వాడీ సేవలు మరింత పారదర్శకంగా, వేగంగా ప్రజలకు చేరే అవకాశం ఉందన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహార వివరాలు, హాజరు నమోదు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను మొబైల్ యాప్‌ల ద్వారా సమర్థవంతంగా నిర్వహించవచ్చని వివరించారు. గ్రామస్థాయిలో కీలక పాత్ర అంగన్వాడీ కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రభుత్వం అమలు చేస్తున్న పోషకాహార పథకాలు, కిట్ల వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు. అంగ న్వాడీల ద్వారా అంది టంచే పోషకాహారం ఎక్కడా దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూరేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలు ప్రజల వరకు చేరాలంటే అంగన్వాడీల పాత్ర అత్యంత కీలకమని, అందుకే వారికి ఆధునిక సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. డిజిటల్ అంగన్వాడీల దిశగా అడుగు 5జి మొబైల్స్ ద్వారా రియల్‌టైమ్ డేటా నమోదు, ఆన్‌లైన్ నివేదికలు, వీడియో ఆధారిత శిక్షణలు పొందే వీలుంటుందని వివరించారు.



## ఎమ్మెల్యే అర్జీల స్వీకరణ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ - సీవీపీ (పీ-4) కార్యాలయంలో ప్రజా దర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించి ప్రజల వద్ద నుండి పిర్యాదులు,వినతులు స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.




## 'ప్రజాదర్బార్'లో ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్‌కు నియోజకవర్గ పరిధిలోని కేంద్రాల ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించి 30 అర్జీలు వచ్చాయన్నారు. సంతనూతలపాడు, చీమకుర్తి, నాగులుప్పలపాడు, మద్దిపాడు మండలాల ప్రజల నుండి ముఖ్యంగా గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు తదితర వాటికి సంబంధించి అధికంగా అర్జీలు వచ్చాయి. ఆయా మండలాల అధికారులతో మాట్లాడి సమస్యలను సత్వరమే పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొగాకు ఉత్పత్తి దారుల సహకార సమైక్య చైర్మన్ మండవ జయంతి బాబు, మండలాల టిడిపి నేతలు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలి: ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ,శాంతి అలవర్చుకుని సమాజంలోని ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచించారు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవికుమార్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు అయిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆనందబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాస్టర్ హయ్యర్ జోషి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పూర్ణ కుమారి, టిడిపి నాయకులు విజయబాబు,తహ సిల్దార్ సుశీల, డిప్యూటీ ఎంపీడీవోలు సుభాష్ చంద్రబోస్, కోటేశ్వరరావు, ఏవో ప్రేమ్సాగర్,వివిధ శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 5జి ద్వారా అంగన్వాడీ సేవలు సులభతరం




వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు,బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న సేవలను వేగవంతం చేసేందుకే ప్రభుత్వం 5జి నెట్వర్క్ ఫోన్లను అందిస్తున్నదని వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు తెలియజేశారు.శుక్రవారం వేమూరులో అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అందిస్తున్న ఫైజీ సాంసంగ్ నెట్వర్క్ ఫోన్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 4జి నెట్వర్క్ ఫోన్లతో అంగన్వాడీ కార్యకర్తలకు వారి కార్యక్రమాల నిర్వహణలో కొంత జాప్యం జరుగుతూ ఉండేదని అంగన్వాడీ కార్యకర్తల కార్యక్రమాలు సులభతరం చేసేందుకు ఫై జీ నెట్వర్క్ ఫోన్ లను ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు.ఈ ఫోన్లను సద్వినియోగం చేసుకొని అంగన్వాడీ కార్యకర్తలు తమ కార్యక్రమాలను సులభతరంగా ముందుకు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి లక్ష్మీదేవి,మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి,టిడిపి నాయకులు విజయబాబు,తహ సిల్దార్ సుశీల,ఎంపీడీవో రవికుమార్, అంగన్వాడి సూపర్వైజర్లు కార్యకర్తలు పాల్గొంటున్నాన్నారు.

## బాపట్ల కలెక్టర్‌కు సాయుధదళాల పతాక దినోత్సవ అవార్డు

సూర్యప్రతినిధి, బాపట్ల



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ శుక్రవారం ఉదయం లోక్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న జరుపుకునే ఈ దినోత్సవం సైనికుల శౌర్యం, విధి పట్ల అంకితభావం మరియు అత్యున్నత స్థాయి నైపుణ్యానికి గౌరవం పలికే సందర్భంగా ఉంటుంది.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, సైనికుల త్యాగం, ధైర్యం ప్రతి ఒక్కరికి ప్రేరణగా ఉండాలి అని అన్నారు. వారు సమాజం మరియు దేశం కోసం చేసే సేవ అత్యంత విలువైనదని, ఈ విధమైన కార్యక్రమాలు సైనికుల సేవలను గుర్తించడానికి మరియు ప్రోత్సహించడానికి అవకాశం కల్పిస్తాయని చెప్పారు.ఈ సందర్భంలో బాపట్ల జిల్లాలో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి గరిష్ట విరాళాలు సేకరించినందుకు జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్‌కు రాష్ట్ర గవర్నర్ ప్రత్యేక అవార్డు అందజేశారు. గవర్నర్ అవార్డు పొందిన వారికి సలహాలు, ప్రోత్సాహాలు ఇస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలను కొనసాగించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## ఏసుక్రీస్తు క్షమాగుణం మార్గదర్శకం: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల



ప్రేమ మూర్తిగా భువిలోకి వచ్చిన ఏసుక్రీస్తు క్షమ, దయ, ప్రేమ గుణాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్. అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పట్టణంలోని షాదీఖానా భవన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు, తేనీటి విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ పెద్దలు, పాస్టర్లకు పంచిపెట్టారు. అనంతరం కొవ్వొత్తులతో క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఏసుక్రీస్తు ప్రభువు అంటేనే ప్రేమ, దయ, క్షమ గుణాలకు ప్రతిరూపమని పేర్కొన్నారు. ఆయన పుట్టినరోజును పండుగగా జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ప్రజల కొరకు వచ్చిన ఏసుక్రీస్తు పరిపూర్ణమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు. ఆయనను స్మరించుకోవడమే ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఏసుక్రీస్తు సూక్తులు వారిని ప్రభావితం చేశాయని, సమాజంలో ఆదర్శ వ్యక్తులుగా ఎదిగారని చెప్పారు. అదే స్ఫూర్తితో క్రైస్తవ సోదరులు సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జగన్నాథం పార్థసారథి మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ఆనందాన్ని అందరిలో నింపాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు.బాపట్ల ఆర్డీఓ పి. గ్లోరియా మాట్లాడుతూ, మానవాళి రక్షణ కొరకే ఏసుక్రీస్తు జన్మించారని, ఆయన చూపిన మార్గం అందరూ అనుసరించదగినదని అన్నారు.ఈ కార్యక్రమంలో మేజర్ ఏసు పాదం వాక్యోపదేశం చేయగా, డీఆర్‌డీఏ పీడీ లవన్న, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్ షాలీమా, ఫాదర్ ఇన్నయ్య, రెవరెండ్ పి. వరబాబు తదితరులు పాల్గొన్నారు.



## కాలభైరవ స్వామికి, అమ్మవారికి అమావాస్య పూజ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం క్షేత్రంలో వెలసిన శ్రీమత్ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారు క్షేత్ర పాలకు రాలు శ్రీ చిన్నమస్తా శక్తి దేవతకు ధనుర్మాసంలో అమావాస్య రోజునభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక దీపారాధన పూజలు చేసి దర్శించుకు న్నారు. అమావాస్య రోజున ప్రత్యేక పూజలు చేసి అమ్మవా రిని దర్శించుకుంటే ఆరోగ్యకరమైన ఈతి బాధలు తొలగి అందరూ సుఖ సంతోషాలతో ఉంటారని పురాణాలుచెబు తున్నాయి. శివాలయంలో వెలసిన శ్రీ కాలభైరవుని దర్శిం చుకుని పూజించుకుంటే కూడా ఆరోగ్య బాధలు నివారణ అవుతాయని వ్యాపారంలో ఆర్థిక లావాదేవీల్లో మంచి జరుగుతుందని అధిక సంఖ్యలో వచ్చి దేవాలయాలు దర్శి ంచు టకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు దేవ స్థానం ఈవో సిబ్బంది అర్చకులు సహాయ సహకారాలు అందించారు.



## ఎమ్మెల్యే నివాసంలో సుచిత్ర వీరయ్యచౌదరి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మెల్యే నివాసంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, ఆయన ధర్మపత్ని మద్దులూరి బాలకొండమ్మ, చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్‌లను ప్రకాశం జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ సుచిత్ర వీరయ్య చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువ గళం పాదయాత్రలో మరియు గత ఎన్నికల ప్రచారంలో వీరయ్య చౌదరి కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయనను కోల్పోవడం తీరని లోటు అని పేర్కొన్నారు.చీరాల నియోజకవర్గం ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని సుచిత్ర వీరయ్య చౌదరి హామీ ఇచ్చారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఇటీవలే గవర్నమెంట్ తలపెట్టిన ఇంటింటి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వేగవ ంతం చేయాలి అని జిఎస్‌డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపీడీవో పి.సుబ్బారావు పేర్కొన్నారు. దీంట్లో భాగంగా జరుగుమల్లి మండలం తూమడుగు గ్రామంలో సర్వే నిర్వహించి సచివాల సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేస్తున్నట్టు తెలిపా రు. ఈ సర్వేలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, డిజిటల్ అసిస్టెంట్ బేబీ శరణ్య, మహిళా పోలీస్ జ్యోతి పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు ప్రశంసనీయం: ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ కార్యకర్తలది చిన్న ఉద్యోగమే అయినా వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి ప్రాజెక్టులోని 3మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం సరఫరా చేసిన 5జి స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగన్‌వాడీ కష్టాన్ని గుర్తించి అంగన్‌వాడీ కార్యకర్తలు ఉద్యోగ విరమణ చేసిన తరువాత లక్ష రూపాయలు, ఆయాలు రూ. 60వేలు ప్రయోజనం పొందేలా గ్రాట్యుటీ చెల్లింపునకు ఉత్తర్వులిచ్చారన్నారు. ప్రభుత్వ పరిపాలన వ్యవహారాలన్నీ ఇప్పుడు ఆన్‌లైన్‌లో జరుగుతున్న నేపథ్యంలో ఇన్నాళ్ల పాత 2జి, 3జి మొబైల్స్‌తో పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా డైలీ యాక్టివిటీస్ అప్‌డేట్ చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు పడుతున్న అవస్థలు గుర్తించి ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తకు సామ్‌సంగ్ 5జి స్మార్ట్ ఫోన్స్ అందచేస్తున్నామన్నారు. కనిగిరి ప్రాజెక్టు పరిధిలో మొత్తం 248 సామ్‌సంగ్ స్మార్ట్ ఫోన్లు అందచేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి చదువురాని గ్రామీణులకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పి.సరోజిని, సూపర్‌వైజర్లు పార్వతి, జరీనా, పద్మజ, ధనలక్ష్మి, మల్లేశ్వరి, సుమతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికులపై పోలీసుల లాఠీఛార్జి సరికాదు

కనిగిరి, మేజర్‌న్యూస్: నెల్లూరులో సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న కార్మికులపై పోలీసులు లాటీ ఛార్జ్ చేయగా ఆ ఘటనను వ్యతిరేకిస్తూ శుక్రవారం కనిగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిరసన తెలియజేశారు. లాఠీచార్జీలు, అరెస్టులతో కార్మికుల పోరాటాలను ఆపలేరని సి ఐ టి యు కనిగిరి పట్టణ కన్వీనర్ పి నరేంద్ర విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కరించాల్సింది పోయి పోలీసుల చేత లాఠీచార్జి చేయించడం దుర్మార్గమన్నారు. సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఓబయ్య, చార్లెస్, శేషయ్య, లక్ష్మయ్య, బాలస్వామి,ఆనంద్, బ్రహ్మయ్య, రమణమ్మ, రోజమ్మ, ఈశ్వరమ్మ, గురవమ్మ, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



## స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అందించడానికి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు నేతృత్వంలో ప్రఖ్యాతిగాంచిన సెంచురియన్ విశ్వ విద్యాలయం ప్రతినిధులతో శుక్రవారం ప్రకాశం భవనంలో సమావేశం జరిగింది. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ముఖ్యంగా మైనింగ్, పోర్టులు, హార్టికల్చర్, ఆక్వా కల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, లాజిస్టిక్స్, హైడ్రోకార్బన్ తదితరులు రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి వీటికి ఇండస్ట్రీ కనెక్ట్ చేయడం వలన జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు నైపుణ్యాన్ని మెరుగురుపరుచుకొని ఉద్యోగాలు పొందడంలో ఎంత మేలు జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. అందులో భాగంగా త్వరితగతిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్/ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడానికి ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సెంచురియన్ యూనివర్సిటీ ప్రతినిధి జే.ఎన్.రావు, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రవితేజ, డిఆర్‌డిఏ పిడి నారాయణ, జెడ్పీ సిఈవో చిరంజీవి, జిల్లాలోని పాలిటెక్నికల్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్లు, జిల్లా ఉపాధి అధికారి రమాదేవి, జిల్లా పరిశ్రముల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, స్టెప్ సిఈవో శ్రీమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

### భాగ్యనగర్‌లో బాలికల కళాశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఆర్వో ఓబులేసు





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని భాగ్యనగర్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల కళాశాల వసతి నెంబర్ 1ను శుక్రవారం రాత్రి జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా వంట గదిని, తాగునీటి వసతులను, మరుగుదొడ్లను, స్టోర్ గదిని పరిశీలించారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా, ప్రతి నెలా వైద్యులు వస్తున్నారా లేదా, వారి ఆరోగ్య పరిస్థితులు, కల్పిస్తున్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. వసతులు, భోజనం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వసతి గృహంలో మొత్తం 128 మంది విద్యార్థులు ఉన్నారు. ఆయన వెంట జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్, రబియా, కె. స్వప్నలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు: ఎమ్మెల్యే తాటిపర్తి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ముందుగా నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీ మణులకు ముందస్తు క్రిస్మస్ శుభా కాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా దోర్నాల మండలంలోని పాస్టర్స్‌కి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నూతనవస్త్రాలు పంపించారు. నూతన వస్త్రాలను దోర్నాల మండల వైయస్సార్సీపి కన్వీనర్ ఘంటా వెంకట రమణా రెడ్డి, దోర్నాల మండలంలో వివిధ గ్రామాలలో ఉన్న పాస్టర్స్‌కి బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## 29న జిల్లా స్థాయి టెన్నిస్ బాల్‌క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు కొండేపి మండల రెవెన్యూ కార్యాలయం హైస్కూల్ స్థలదాత స్వర్గీయ బూదవాటి సోమయ్య నాయుడు జ్ఞాపకార్థంతో నందమూరి తారక రామారావు ఇరవైతొమ్మిదోవ వర్ధంతి సందర్భంగా దామచర్ల సత్య యువ సేన నేతి రవికుమార్ ఆధ్వర్యంలో ఈనెల ఇరవై తొమ్మిదోవ తేదీన నియోజకవర్గ కేంద్రం అయినటువంటి కొండేపి హైస్కూల్‌లో నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలతో జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్లు వారు తెలియజేశారు. మొదటి బహుమతి అరవై వేలు, రెండవ బహుమతి ముప్పై వేలు, మూడోవ బహుమతి ఇరవై వేలు, నాల్గవ బహుమతి పదివేలు ఇస్తున్నట్లు తెలియజేశారు. ఎంట్రీ ఫీజు ఎనిమిది వందలు ఎంట్రీ ఫీజు చివరి తేదీ ఈనెల ఇరవైఐదు చెల్లించవలసిన సెల్ నెంబర్ 9666254791 వై.శంకర్ సంప్రదించాలన్నారు.

## జాతీయ వినియోగదారుల వారోత్సవాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: బాలికల ఉన్నత పాఠశాల నందు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్, సూర్య విద్య నికేతన్ నందు ప్రభుత్వం వారు పంపిన ప్రతిజ్ఞ పత్రంలో గల సారాంశాన్ని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీరారెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ పిడతల రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రసూల్, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీరయ్యచౌదరి హత్యకేసులో పోలీసుల ప్రతిభ

### జిల్లా పోలీసులకు ఏబిసిడి అవార్డులు ప్రదానం

### అభినందించిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : కీలక కేసుల దర్యాప్తులో రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చిన స్ఫూర్తితో, రెట్టింపు ఉత్సాహంతో మున్ముందు కూడా పని చేయాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన జిల్లాలోని ఎన్.జి.పాడు మండలం, అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసును లోతుగా దర్యాప్తు చేసి, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిల అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపటం జరిగింది. ఈ నెల 19వ తేదీన మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన అవార్డు ప్రదాన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి సమక్షంలో ఏబిసిడి అవార్డు ప్రదానం చేయటం జరిగింది. కేసులో అత్యుత్తమ విధులు నిర్వహించిన పోలీసు అధికారుల నేతృత్వంలో చేపట్టిన సమగ్ర దర్యాప్తు ఫలితంగా ప్రకాశం జిల్లా పోలీసు శాఖకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ప్రస్తుతం విజయనగరం జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్. దామోదర్, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ యు. సుధాకర్, ప్రస్తుత ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యస్. జగదీష్, డీటీసీ ఇన్స్పెక్టర్ వై. పాండురంగారావు, గతంలో చీమకుర్తి ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన యం. సుబ్బారావు, సోషల్ మీడియా సెల్ ఇన్స్పెక్టర్ వి. సూర్యనారాయణ, సంతనూతలపాడు ఎస్సై వి.అజయ్ బాబు ఈ అవార్డును అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కీలక కేసుల దర్యాప్తులో అత్యంత ప్రతిభ కనపరచడాన్ని గుర్తించి ప్రతిష్ఠాత్మకంగా ప్రతి మూన్నెల్లకు ఒకసారి ప్రకటించే ఏబిసిడి (అవార్డు ఫర్ బెస్ట్ క్రైం డిటెక్షన్ ) అవార్డు జిల్లాకు దక్కడం. అందునా గౌరవ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం విశేషం. జిల్లా పోలీసు శాఖ సాధించిన ఈ ఘనత మరింత బాధ్యతతో ప్రజల భద్రత కోసం పనిచేయడానికి ప్రేరణగా నిలవాలని ఎస్పీ ఆకాంక్షించారు.



## చీమకుర్తిలో మున్సిపల్ కార్మికుల నిరసన ప్రదర్శన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: నెల్లూరులో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని శాంతియుతంగా పోరాటం చేస్తున్న కార్మికులపై పోలీసులు లాఠీచార్జ్ చేయటాన్ని ఖండిస్తూ చీమకుర్తి మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సిఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఇ ట్టా నాగయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని ఆందోళన చేస్తున్న వారిపై లాఠీచార్జ్ చేయడం సరైనటువంటి కాదు అన్నారు. కార్మికులు సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలేటి ఏడుకొండలు పాటిబండ్ల పద్మ, ఏడుకొండలు, ఏలేషా, వెంకటేశ్వర్లు,గోవింద్, పిచ్చయ్య, పాల్గొన్నారు.

## కె.అగ్రహారంలో 4వ రోజు ధనుర్మాస కార్యక్రమాలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం కె. అగ్రహారంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ధనుర్మాస కార్యక్రమాలు 4వ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో శిద్దా హనుమంతరావు దంపతులు, మరో ముగ్గురు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిద్దా హనుమంతరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూజారి వెంకటేష్, రవి రామానుజచార్యులు, దామోదర్ రావు, హరి, రాంబాబు, శీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఐని మర్యాదపూర్వకంగా కలిసిన మిరియం



ఉలవపాడు మేజర్‌న్యూస్: ఉలవపాడులో ఇటీవల నూతన ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన జి.సుబ్బారావును 13 9 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసు లు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఆయన ఎస్‌ఐకి బొకే ఇచ్చి శాలువాతో సత్కరిం చారు.

## నూతన ఎస్‌ఐ వెంకటరమణయ్యను సన్మానించిన వైసిపి నేతలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దోర్నాల పోలీస్ స్టేషన్‌కు నూతనంగావచ్చిన ఎస్సై వెంకటరమణయ్యను పూల మాలలతో శాలువలతో దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి దోర్నాల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ డి.రసూల్ అల్లు రమణారెడ్డి రావిక్రింది రామారావు స్వామి, వెన్న వెంకటేశ్వర రెడ్డి, వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

# పంగులూరులో ఘనంగా రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు



పంగులూరు, మేజర్‌న్యూస్: క్రీడల పట్ల ఆసక్తిని పెంచి యువతను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దు తున్నారని ఆంధ్ర ప్రదేశ్ శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. మండల కేంద్రం పంగుళూరులోని మాగంటి సుబ్బరామిరెడ్డి బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల ఆవరణలో జరుగుతున్న 44వ రాష్ట్రస్థాయి బాల బాలికల ఖోఖో పోటీలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర స్వామి బాల రాముడు విగ్రహాల వద్ద పూజ చేశారు. అనంతరం ముఖ్య అతిధులు శాప్ చైర్మన్ రవి నాయుడు, మాజీ ఎమ్మెల్యే గరటయ్య, సీతారామరెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ జెండాను , రాష్ట్ర క్రీడా పతాకం, జిల్లా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. అంతర్జాతీయ క్రీడాకారుడు శివారెడ్డి క్రీడజ్యోతిని ప్రాంగణమంతా తిప్పగా, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ క్రీడ జ్యోతిని ముఖ్య అతిధులు వెలిగించారు. అనంతరం జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు క్రీడల పట్ల క్రీడాకారుల పట్ల మక్కువ  అన్నారు. రాజకీయాలకు కుల మతాలకు అతీతంగా క్రీడలుఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లోకేష్ తెలిపారు అన్నారు. గ్రామీణ ఆటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. అకాడమీని నడపడం చిన్న విషయం కాదని , ఎన్నో సంవత్సరాలుగా ఖో ఖో అకాడమీ ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను శిక్షణ ఇస్తున్న సీతారామరెడ్డి సేవలు ఎనలేనివన్నారు. వరల్డ్ కప్‌లో శివారెడ్డి అత్యుత్తమనంగా ఆడి దేశానికి పేరు ప్రతిష్ట తెచ్చాడన్నారు. అనంతరం క్రీడాకారుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య, కోకో ఫెడరషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు మేకల సీతారామిరెడ్డి, రాష్ట్ర ఖో ఖో కార్యదర్శి కే హనుమంతరావు, వైస్ ప్రెసిడెంట్ గిరి ప్రసాద్, రఫరా బోర్డ్ కన్వీనర్ భద్రారెడ్డి, డిఎస్డిఓ రాజరాజేశ్వరి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు రఘుబాబు జిల్లా కార్యదర్శి పుల్లయ్య ఒలంపిక్ అధ్యక్షులు కుర్ర భాస్కరరావు, మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, రోటరీ అధ్యక్ష కార్యదర్శులు బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు, జడ్పిటిసి రాయని వెంకట సుబ్బారావు, కర్రీ వెంకట సుబ్బారావు, బాచిన చౌదరి బాబు ధనుంజయ, వై శ్రీనివాసరెడ్డి, వై సీనయ్య,కాలేజీ ప్రిన్సిపాల్ ఉషారెడ్డి పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి**

బాల సదనం కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళాకమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ఉందనే భరోసాను కల్పించాలని ఆమె చెప్పారు. రాష్ట్రంలో మహిళలు, ఆడ పిల్లలకు ఆశ్రయం కల్పించడానికి సఖి వనస్టాప్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక దాడులుజరగ కుండా అవగాహన కల్పించాలని అధికారులకు చెప్పారు. కళాశాలలో, పాఠశాలలో బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని ఆమె చెప్పారు. రిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న నర్సింగ్ హాస్టల్‌లో 500మంది విద్యార్థులు ఉండడానికి అసౌకర్యంగా ఉందని ప్రత్యేక భవనంలోకి మార్చాలని విద్యార్థులు కోరన్నారు. సఖి



వన్ స్టాప్ సెంటర్లో అమలు జరుగుతున్న కార్యక్రమాల గురించి చైర్పర్సన్ అధికారులను అడిగితెలుసు కున్నారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ఉన్న గృహహింస నిరోధక చట్టం కేంద్రాన్ని చైర్పర్సన్ పరిశీలించారు.



బాలసదనం కేంద్రంలో ఉన్న పిల్లలతో చైర్పర్సన్ ముచ్చటించారు. బాల సదనం కేంద్రంలో పిల్లలతో సెమీ క్రిస్మస్ వేడుకల్లో చైర్పర్సన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళాసంక్షేమశాఖ అధికారి సువర్ణ, నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపల్ సుమిత్రా దేవి, దిశ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి రమణ మూర్తి, మహిళాశిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమం, అభివృద్ధి ఎన్నికల్లో హామీల అమలు

**మొదటి పేజీ తరువాయి** చేశారు. మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ సాంఘిక, సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ హాస్టళ్లలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు దర్శి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీల అమలు, నిధుల మంజూరు, పనుల పురోగతి తదితరాలపై కలెక్టర్‌తో చర్చించారు. తూర్పువీరాయపాలెంలో పట్టాల పంపిణీ, ఇళ్ల స్థలాల కేటాయింపు, అభివృద్ధి కార్యక్రమాల అమలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులు, నిధుల మంజూరుపై కూడా చర్చించారు. నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధుల మంజూరు అంశాలను విన్నవించారు. మంచినీటి పథకం ఫిల్టర్ బెడ్ల ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు, పనుల ప్రారంభం, సంక్షేమ పథకాల అమలు, సిబ్బంది కొరత తదితర అంశాలపై డాక్టర్ లక్ష్మీతో పాటు యువ నేత డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లు చర్చించారు.

## అంగన్‌వాడీ వ్యవస్థలో వేగవంత సేవలు

**మొదటి పేజీ తరువాయి** అంగన్‌వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్ల పంపిణీకి రూ 75 కోట్లు ప్రభుత్వం హెచ్చిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అంగన్‌వాడీ సిబ్బంది వేతనాలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో 5 వేల మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాల స్థాయికి అప్‌గ్రేడ్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్వామి మరో సారి స్పష్టం చేశారు.



# సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్: ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రజా సమ స్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే ఆనందబాబు తెలియ జేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా అన్ని స్థాయిల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ లు




ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అర్జీదారుల నుంచి అర్జీల సేకరించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే ఆనందబాబు చర్యలు తీసుకున్నారు. ఆయనతోపాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్, తహసిల్దార్ సుశీల,ఎంపీడీవో రవికుమార్,సిడిపిఓ లక్ష్మీదేవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య,పార్టీ నాయకులు మన్నే పసి,షేక్ హనీఫ్,తదితరులు పాల్గొన్నారు.



## చెకుముకి పోటీలలో విజేతలైన ఆల్ కమల్ అకాడమీ విద్యార్థులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: జిల్లాస్థాయి చెకుముకి సంబరాలలో ప్రైవేట్ విభాగంలో విజేతలైన నిజాంపట్నంలోని ఆల్ కమల్ క్రియేటివ్ అకాడమీ విద్యార్థులు దండుప్రోలు కుశాంతు, పీత గౌతమ్ నాగేంద్రం వర్మ, కొక్కిలిగడ్డ జేరు బాబేలు, ఈనెల 21, 22 ,23 తేదీలలో కాకినాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి చెకుముకి ప్రతిభ పరీక్షకు హాజరు అవుతారని జిల్లా విజ్ఞాన వేదిక అధ్యక్షులు దబ్బకూటి హరిబాబు శుక్రవారం తెలిపారు. వీరిని మండల విద్యాశాఖ అధికారులు ఆర్. శోభా చంద్, జి .శేష గోపాలం, విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రదర్శన ఇచ్చి ప్రథమ బహుమతి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, సి ఆర్ పి జె సులోచన, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు ఉల్లాగుంట కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థినికి చేయూత

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామపంచాయతీ అద్దేపల్లి లో నివసిస్తున్న దివి హరిత ఇంటర్ చదువుతూ పేదరికం కారణంగా ఫీజులు కట్టలేక విద్యకు దూరమైనందున చిన్ననాటి మిత్రుల గ్రూప్ 1976-77 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల తరపున పసుపు లేటి శివ రామ ప్రసాద్ అభ్యర్ధన మేరకు హైదరాబాద్‌లో నివసిస్తున్న భట్టిప్రోలు గ్రామ వాసి బట్టు నాంచారయ్య(చారి)ఆ విద్యార్థికి చేయూతనిచ్చారు.ఆ విద్యార్థిని ఫీజు మొత్తం చెల్లించి విద్యకు తొడ్పాటు ఇచారు. దీనిలో భాగంగా బ్యాచ్ విద్యార్థులు ఆ విద్యార్థిని కుటుంబం నకు, పుస్తకాలు బట్టలు,స్కూల్ యూనిఫామ్,పౌష్టిక ఆహారం, నిత్యావసరసరుకులు అందించారు. అతిధి బోలిశెట్టి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ 1976-77విద్యార్థుల సేవలను,దాత బట్టు నాంచారయ్య ధాత్రుత్వాన్నీ ప్రశాంశించారు. దీనిలో మద్దుల వెంకటరత్నం, సయ్యద్ యూసఫ్,పి.రమేష్,పసుపులేటి శివరామ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

తాళ్ళురు, మేజర్‌న్యూస్: రాష్ట్ర 104 ఉద్యోగుల సమస్యలను అధికారులకు తెలియ జేసినందుకు 104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సస్పెన్షన్ లెటర్ ఇవ్వడం జరిగింది వెంటనే ఇచ్చిన లెటర్ రద్దు చేసుకుంటూ డ్యూటీ ఎక్కించాలి 104 ఉద్యోగులకు భవ్య యాజమాన్యం తగ్గించిన జీతాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలి అని ప్రకాశం జిల్లా 104 సంఘ ప్రధాన కార్యదర్శి కే.రవి వర్మ మరియు డి ఈ ఓ కే.వంశీ రెడ్డి. అన్నారు. 104 ఉద్యోగులకు గతము లో ఇచ్చిన విధంగానే సంవత్సరానికి 15 క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలి పూర్తిస్థాయిలో 104 వాహనాలలో బఫర్ ఉద్యోగులను తీసుకోవాలి భవ్య యాజమాన్యం 7 నెలలు పూర్తయిన కానీ ఇప్పటివరకు ప్లే స్లిప్పులు నియామక పత్రాలు మరియు ఐడి కార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వాలేదు. అన్నారు .గ్రామీణ ప్రాంతాలలో 104 సంజీవినిగా ప్రభుత్వానికి మంచి పేరు



తీసుకొస్తున్న 104 గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులతో బీపీ, షుగరు, మరియు ఫిట్స్ ఇతర సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరికీ మందులు పూర్తిస్థాయిలో అందేలాగా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి. సమస్యలు పరిష్కారం కొరకు పై అధికారులు కి పంపించమని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు మౌనిక మరియు శ్రీకాంత్ రెడ్డి తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు వినతిపత్రం ఇవ్వటం జరిగిందని వారు తెలిపారు.

## 21న జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ పోటీలు డిసెంబర్ 21 (ఆదివారం) ఉదయం 8 గంటలకు చిన్నగంజాం మండలంలోని కడవకు దురు జెడ్పీ హైస్కూలు అవరణలో నిర్వ హించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోస



యేషన్ సెక్రటరీ ఎం.వెంకట్ రెడ్డి, ప్రెసిడెంట్ బి.స్వామిరెడ్డి తెలిపారు. పురుషులు, మహిళల విభాగంలో 10 కిలోమీటర్లు, 20 ఏళ్లలోపు బాలురకు 8 కిమీ, బాలికలకు 6 కిమీ, 18 ఏళ్లలోపు బాలురకు 6 కిమీ, బాలికలకు 4 కిమీ, 16 ఏళ్లలోపు బాలురు-బాలికలకు 2 కిలోమీటర్ల విభాగాల్లో పోటీలు జరుగుతాయని వెల్లడించారు. పోటీల్లో పాల్గొనే వారు ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. విజేతలు డిసెంబర్ 24న కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు. వివరాలకు 8309788443, 8978482329 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు శుక్రవారం అంబేద్కర్ భవన్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మునిసిపల్ కమిషనర్ రఘు నాథ రెడ్డి, క్రిస్మస్ సందర్భంగా సిబ్బందికి




హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, శాంతి మరియు ఐక్యతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అందించే సేవలు మరింత సమర్థవంతంగా అందించే ందుకు సిబ్బంది అందరూ సమైక్యంగా, అంకిత భావం తో పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. సమాజ హితమే లక్ష్యంగా తీసుకొని, సేవాభావంతో విధులు నిర్వహించినప్పుడే నిజమైన క్రిస్మస్ భావం సాకారమవుతుందని కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా పారిష్ పాస్టర్.సి.హెచ్ యేసు రత్నం క్రిస్మస్ సందేశాన్ని అందించారు. సందర్భంగా క్రిస్మస్ కాండిల్ సర్వీస్ ఘనంగా నిర్వహించారు.క్రిస్మస్ కేక్ కటింగ్ నిర్వహించి అందరు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.ఎస్.ఆర్. కృష్ణ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎస్.మల్లిఖా ర్జున రావు, రెవెన్యూ ఆఫీసర్ అండ్ ఇన్‌చార్జ్ మేనేజర్ అబ్దుల్ జబ్బార్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.



## వైకాపా మోడల్ నియోజకవర్గంగా వేమూరు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్సిపి మండల కమిటీలు గ్రామ కమిటీలు గ్రామ అనుబంధ కమిటీలు నియమించడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేమూరు నియోజవర్గం రెండవ స్థానంలో నిలిచిందని వైఎస్ఆర్సిపి స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారని వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ వేమూరు నియోజక వర్గంలోని వైసీపీ కమిటీ సభ్యులందరికీ ఆడియో కాన్ఫరెన్స్ లో ధన్యవాదాలు తెలియ పచ్చడం జరిగిందన్నారు.వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోకబాబును పలువురు పార్టీ శ్రేణులు కొనియాడారు.



## పట్టణంలో రాజ్‌పాల్ హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు

రేపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు సేవ చేయడంలో ప్రత్యేక ఆనందం ఉంటుందని రాజ్ పాల్ హెల్పింగ్ హాండ్స్ అధినేత అలా రాజ్ పాల్ అన్నారు. శుక్రవారం నిరాశ్రయులకు రగ్గులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాజ్ పాల్ మాట్లాడుతూ ఇంకొల్లు సాయి వర్ధన్ సహకారంతో రాజ్ పాల్ హెల్పింగ్ హ్యాండ్స్ (పాల్స్ చారిటబుల్ ట్రస్టు)టీమ్ ఆధ్వర్యంలో ఇల్లు లేక రోడ్ మీద ఉంటున్న మరియు 5 వ వార్డ్ లోని షెల్టర్ నందు నిరాశ్రయులకు చలి ఎక్కువ ఉండటంతో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరికి సహాయం చేయడంలో ఎంతో ఆనంద%శ్% ఉంటుందని ఎదుటి వ్యక్తి ఆనందం కోసం కరోనా సమయంలో కూడా సభ్యులందరూ కలిసి ఎంతో సేవ చేశారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాజ్ పాల్ హెల్పింగ్ హ్యాండ్స్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



## మేఘా ఇంజినీరింగ్ సిబ్బంది శుభాకాంక్షలు

సియస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన కనిగిరి శాసనసభ్యులు, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి దేశంలోని మౌళిక సదుపాయాలు నిర్మాణ ప్రముఖ సంస్థ, బికెవి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి గుత్తేదారు సంస్థ మేఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం కనిగిరిలో ఎమ్మెల్యే కార్యాల ఓయంలో కలసి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి మేఘా సిబ్బంది చిన్న పూలమొక్కను అందచేసి నూతనంగా జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా మేఘా సంస్థ తరుపున ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలియచేశారు. ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన వారిలో మేఘా సంస్థ ప్రతినిధులు జి.శ్రీనివాసుల రెడ్డి, సహచర ప్రతినిధులు, సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్తు మీటర్లకు ఆధార్ నంబరు అనుసంధానం

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు తప్పక తమ విద్యుత్ మీటర్లకు మీ ఆధార్ నెంబర్‌ను నమోదు చేసుకోవాలి బాపట్ల పట్టణ విద్యుత్ శాఖ ఏఈ సాయి శ్రీనివాస్ తెలిపారు.బాపట్ల పట్టణ విద్యుత్ శాఖ AE సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ బాపట్ల పట్టణం లో పటేల్ నగర్ ఫస్ట్ లైన్ నందు లైన్ మాన్ సేవ నాయక్, ప్రతి



ఇంటికి తిరుగుతూ విద్యుత్ మీటర్లకు తమ ఆధార్ నెంబర్లను లింకు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బాపట్ల పట్టణంలో ఉన్నటువంటి విద్యుత్ వినియోగదారులు. మా లైన్ మాన్లు మీ ఇంటికి వచ్చి మీ విద్యుత్ మీటర్లకు మీ ఆధార్ నెంబర్ను నమోదు చేయడం జరుగు తుందన్నారు.

## భారతీయ జప ధ్యాన విద్యలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: పురాతనం నుంచి మనకు జప ధ్యాన విద్యలు పూర్వీకుల నుంచి వచ్చాయని మైలవరం సీనియర్ ధ్యాన మాస్టర్ టోనేశ్వరి అన్నారు.కర్లపాలెం గణపవరం రోడ్డులోని శ్రీ గురువాణి ధ్యాన కేంద్రంలో అమావాస్య ధ్యానం



నిర్వహించారు.100 మంది ధ్యానులు సత్సాంగం, ధ్యానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోనేశ్వరి మాట్లాడుతూ ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా మన శరీరంలో 2 లక్షల పైగా నాడులు ప్రభావితం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కూనం చంద్రశేఖర రావు,లీలాకుమారి తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి లక్ష్యం

## టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ - ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల ప్రజా వేదిక 'ప్రజాదర్బార్' అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సియం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో తెలియచేశారు. నివాస స్థలాలు, పక్కా గృహాలు దివ్యాంగ పెన్షన్లు, సామాజిక పెన్షన్లు, విద్యుత్ సమస్యలు, గ్రామాల్లోని సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకు అర్జీలు అందచేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వారి సమస్యల పరిష్కారానికి తామున్నామంటూ ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమంలో తమకు తెలియచేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటామన్నారు.



# రూ. 5.59 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు

## ఎమ్మెల్యే బిఎన్, మేయర్, కార్పొరేటర్లు, అధికారులు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: నగర పరిధిలోని 38,39, 40,41,43 డివిజన్‌లలో శుక్రవారం సుమారు రూ.5.59కోట్ల విలువైన పనులకు సంతనూతపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ శంకుస్థాపనలు చేశారు. ముందుగా 39వ డివిజన్ సమతానగర్‌లో రూ.2కోట్లతో నిర్మించనున్న రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. తరువాత 38వ డివిజన్ సమతానగర్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద రూ.1 కోటి వ్యయంతో చేపట్టనున్న రోడ్లు, కాల్వలు, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం 40వ డివిజన్ ద్వారకా నగర్ రెండో లైన్‌లో రూ.1కోటి వ్యయంతో చేపట్టనున్న రోడ్లు, కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తరువాత 41వ డివిజన్ ఎన్‌టిఆర్ కళాక్షేత్రం వద్ద రూ.1.03కోట్లతో నిర్మించనున్న రోడ్లు, కాల్వల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 43వ డివిజన్ విరాట్ నగర్‌లో రూ.56.64లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్లు, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. డిస్ట్రిక్ మినరల్ ఫండ్ గ్రాంటు నుంచి వచ్చిన నిధులతో ఈ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. త్వరలో ఈ కార్యక్రమాలన్నీ పూర్తి అవుతాయని సంతనూలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ ఈసందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె వెంకటేశ్వరరావు, ఇంజినీర్ ఏసయ్య, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్, పలుడివిజన్‌ల కార్పొరేటర్లు, టిడిపి నాయకులు, నగరపాలక సంస్థ అధికారులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# టూరిజం నకిలీ వెబ్‌సైట్ కేసు ఛేదనలో బాపట్ల పోలీసులకు రాష్ట్రస్థాయి ఏబిసిడి అవార్డు

సూర్యప్రతినిధి, బాపట్ల



పర్యాటక శాఖకు చెందిన వెబ్‌సైట్‌లను పోలిన నకిలీ వెబ్‌సైట్‌ల ద్వారా యాత్రికులను మోసం చేసిన సైబర్ నేరాన్ని సమర్థవంతంగా ఛేదించినందుకు బాపట్ల జిల్లా పోలీసులకు ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి ఎబిసిడి (Award for Best Crime Detection) అవార్డు లభించింది. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పాటు కేసును ఛేదించిన పోలీస్ బృందానికి ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్‌గుప్తా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ పోలీస్ ప్రధాన కార్యాలయంలోఅందజేశారు. బాపట్ల సూర్యలంక హరిత రిసార్ట్స్ పేరుతో నకిలీ వెబ్‌సైట్‌ను రూపొందించి పర్యాటకులను మోసం చేసిన ఘటనపై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు లోతైన దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసి కేసును ఛేదించారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యాటక ప్రాంతాలు, దేవస్థానాల పేర్లతో నకిలీ వెబ్‌సైట్‌లు రూపొందించి భారీగా నగదు మోసం చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసును ఒక సవాలుగా స్వీకరించి విజయవంతంగా పూర్తి చేసిన జిల్లా పోలీస్ బృందాన్ని డిజిపి ప్రత్యేకంగా అభినందించారు.

అవార్డు పొందిన పోలీస్ అధికారులు

1. జి.రామాంజనేయులు, డిఎస్పీ, బాపట్ల. 2. కె.శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్, బాపట్ల రూరల్. 3. టి.శ్రీకాంత్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, సైబర్ సెల్. 4. షేక్ నాయబ్‌రసూల్, సిఐ, తెనాలి రూరల్ (గతంలో ఎస్ఐ, బాపట్ల ఐటీ కోర్). 5. పి.సుబ్బరాజు, హెడ్ కానిస్టేబుల్, బాపట్ల రూరల్. 6. వి.రమేష్, హెడ్ కానిస్టేబుల్, బాపట్ల రూరల్. 7. డి.సురేష్, కానిస్టేబుల్, ఐటీ కోర్. 8. కె.నాగరాజు, కానిస్టేబుల్, బాపట్ల రూరల్. 9. కె.బుజ్జిరాజు, కానిస్టేబుల్, బాపట్ల రూరల్. 10. డి.తబిత, మహిళా కానిస్టేబుల్, ఐటీ కోర్. 11. ఐ.కీర్తి, మహిళా కానిస్టేబుల్, ఐటీ కోర్. ఈ అవార్డు బాపట్ల జిల్లా పోలీసుల కృషికి గుర్తింపుగా నిలిచిందని అధికారులు తెలిపారు.





# రైతన్న మీ కోసంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అందించిన అన్నదాత సుఖీభవ ద్వారా అందిస్తున్న ఆర్థిక చేయూత, సబ్సిడీ ద్వారా అధునాతన పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ బాలాజి నాయక్, వ్యవసాయాధికారి పి.జ్యోత్స్న దేవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకట రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి పి.గోపినాథ్ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య, మాజీ యంపిపి ఏసుదాసు, కలుజ్వలపాడు టిడిపి నాయకులు మేకల అచ్చిరెడ్డి, కూనపులి మహేష్, నాలి బాలయ్య, టి.శ్రీను, మేకల నాగార్జున రెడ్డి, రామకృష్ణ, ఎస్‌కె రాజెల్, టిడిపి మండల నాయకులు ఈర్ల వెంకటయ్య, నరసింహారావు, గుర్రపుశాల నరసింహ, నంబుల లక్ష్మయ్య, తంగిరాల అనీల్, కందుల చిట్టిబాబు, గుమ్మా కాశయ్య, రాజారపు గురవయ్య, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికా సుంకాల ప్రభావం, సహాయ చర్యలపై మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశం, ఆంధ్రప్రదేశ్‌లో అమెరికా అధిక సుంకాల ప్రభావం, జరిగిన నష్టం, నష్ట నివారణ చర్యలు మరియు నూతన మార్కెట్లు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర పరిశ్రమల మంత్రి జితిన్ ప్రసాద వివరణ ఇచ్చారు. గత 2 సంవత్సరాలలో అమెరికా అధిక సుంకాలతో దేశం ఆంధ్రప్రదేశ్‌లోని పరిశ్రమలు, వ్యాపారం, వ్యవసాయం, సముద్ర ఎగుమతులు తదితర రంగాలలో జరిగిన నష్టం మరియు ఎగుమతులపై ప్రభుత్వం పర్యవేక్షణ కొనసాగించుచున్నదని, దేశంలో మొత్తంలో 2023లో 279 బిలియన్ డాలర్లు, 2024లో 284 బిలియన్ డాలర్లు, 2025లో 292 బిలియన్ డాలర్లు దేశంలో మొత్తం ఎగుమతులు జరుగగా, సముద్ర ఉత్పత్తులు వరుసగా 5.22, 4.95, 5.75 బిలియన్ డాలర్లు జరిగాయని, ఆంధ్రప్రదేశ్ నుండి 2023-24లో 19,760 మిలియన్ డాలర్లు, 2024-25లో 20.783 మిలియన్ డాలర్లు సరుకుల ఎగుమతులు జరిగాయని తెలిపారు. అమెరికా సుంకాల చర్యలపై ఉభయ ప్రయోజనకారియైన భారత్ -అమెరికా ద్వైపాక్షిక వాణిధ్య ఒప్పందం అనుసరించి చర్చలు ప్రభుత్వం జరుపుతున్నదని, దాని ప్రభావం తగ్గింపుకు సమగ్ర బహుముఖ వ్యూహం రచించినదని, తక్షణ ఉపసమనం కొరకు అన్ని పరిశ్రమలకు సహాయక చర్యలు క్రింద, 2025-26 వరకు 2030-31 వరకు అన్ని రకాల ఎగుమతులు పెంపుకు రూ.25,060 కోట్లు, నూరు శాతం క్రెడిట్ గారెంటీ క్రింద రూ.20,000 కోట్లు సముద్ర ఉత్పత్తుల పెంపుకు రూ,21,274 కోట్లు ఆమోదించబడినదని తెలిపారు. రిజర్వు బ్యాంకు వారు నష్టపడిన ఎగుమతిదారులకు రుణ చెల్లింపులపై తాత్కాలిక నిషేధం కల్పించిందని తెలిపారు. అధిక సుంకాల ప్రభావంపై వుత్పత్తిదారులు, ఎగుమతిదారులు, ఎగుమతి కౌన్సిల్స్, పరిశ్రమల సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రభుత్వం చర్చలు జరుపుచున్నదని కేంద్ర మంత్రి తెలియజేశారు.



# సంతృప్తికరంగా ఆకాంక్షిత అభివృద్ధి పనులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం యాస్పిరేషనల్ బ్లాక్ కింద చేపట్టిన ఆకాంక్షిత అభివృద్ధి పనులు జిల్లాలోని యర్రగొండపాలెం మండలంలో బాగున్నాయని ఈ పథకం పర్యవేక్షణకు నియమితులైన ప్రభారి అధికారి వి.శ్రీనివాసరావు అన్నారు. యర్రగొండపాలెం మండలంలో శుక్రవారం క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన అనంతరం ఆయన ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధికి ఆస్కారం ఉండి ప్రత్యేక దృష్టి సారిస్తే మరింత అభివృద్ధి సాధించగలిగే అవకాశం ఉన్నట్లు గుర్తించిన ఆకాంక్షిత పథకం మండలంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 39 అంశాలలో కొన్ని అంశాల్లో వంద శాతం లక్ష్యాలను సాధించారని సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన అంశాలపై కూడా శ్రద్ధ చూపాలని కోరారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ఆకాంక్షిత మండలంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించాలన్నారు. వచ్చే రెండు మూడు నెలల్లో పూర్తిస్థాయిలో లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ సుధాకర్ రెడ్డి, డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ పద్మశ్రీ, డిఆర్డిఏ పిడి నారాయణ, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, డ్వామా పిడి జోసఫ్ కుమార్ పాల్గొన్నారు.

# బ్యాంక్ ఖాతాల్లో నిలిచిన నగదు తిరిగి పొందండి: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల



మనుగడలో లేని బ్యాంక్ ఖాతాల నుంచి నగదును తిరిగి తీసుకోవడానికి ఆర్.బి.ఐ అనుమతులు ఇచ్చిందని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్. తెలిపారు. మీ డబ్బు-మీ హక్కు పేరుతో యూనియన్ బ్యాంక్ రూపొందించిన గోడ పత్రాలను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. బ్యాంకు ఖాతాలను పదేళ్లుగా వినియోగించకుండా నిలిపివేస్తే ఆ ఖాతాలలోని నగదు ఆర్.బి.ఐ ఖాతాలోకి వెళ్ళిపోతుందని కలెక్టర్ చెప్పారు. అలాంటి ఖాతాలలో నిల్వ ఉన్న నగదు బాపట్ల జిల్లాలో వ్యక్తిగత ఖాతాలకు చెందిన సొమ్ము రూ. 29.87 కోట్లు కాగా, వివిధ సంస్థలకు చెందినవి రూ. 2.50 కోట్లు ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన నగదు రూ. 1.60 కోట్లు ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకులలో ఈ నగదు రూ. 33 కోట్లకు చేరిందన్నారు. వీటిని పొందడానికి కేవైసీ తో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందిస్తే మీ ఖాతాలకు నగదు తిరిగి చేరుతాయన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాలను గమనించి, నిలిచిపోయిన ఖాతాల నుంచి మీ సొమ్మును తిరిగి పొందాలన్నారు.



## రెండు చుక్కలతో పోలియో నిర్మూలన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రెండు చుక్కలతో పోలియో వ్యాధి నిర్మూలన జరుగుతుందని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీన 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమం కర్లపాలెం మండలంలోని 20 గ్రామ పంచాయతీ లలో నిర్వహిస్తున్నా మన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సూపర్వైజర్ ఈసాకు, సి హెచ్ ఓ సువర్ణకుమారి, పి హెచ్ ఎన్ ప్రభావతి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేదలకు దుప్పట్లు పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్ : కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇందిరానగర్లోని నిరుపేద మహిళలకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష ,పోలీసురావు లు అందజేశారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం అభినందనీయని తెలిపారు. అబ్దుల్ కలాం ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ దాతలు,సభ్యుల సహకారంతో క్రమం తప్పకుండా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక గఫూరు,ఆయుబ్ బేగ్ ఛందోలు,షేక్ ఇబ్రహీం,బహదూర్ బాష ,షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత మెగా వైద్య శిబిరం

చిన్నగంజాం మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం మాటాపల్లి పంచాయతీ పరిధిలోని జీడీచెట్ల పాలెంలో కొండూరి భద్రయ్య జ్ఞాపికార్థంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, పర్చూరు నియోజకవర్గ బీసీ సెల్ కార్యవర్గ సభ్యుడు కొక్కిలిగడ్డ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని రామాలయం సమీపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేస్తామని వెల్లడించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులతో పండించిన పంటల ద్వారా ఆరోగ్యం మరియు ఆదాయం కలుగుతుందని మండల కోఆర్డినేటర్ మేమినేని శివకుమారి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ రైతు సాధికారత సంస్థ నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్ నిర్వహిస్తున్న ప్రత్యేక మండల సమైక్య సమావేశం నిజాంపట్నం సమైక్య కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎం మస్తాన్ రావు అధ్యక్షత నిర్వహించగా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రకృతి సేద్యం సాగులో అపోహాలు విడనాడి ప్రకృతి సేద్యం ఎలా ముందుకు తీసుకువెళ్లాలో ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సహాయ పడతారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయ రాజు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వచ్చే మార్పులను గమనించి భూమి ఆరోగ్యం మెరుగుపడాలంటే ప్రగతి వ్యవ సాయం ద్వారా మాత్రమే సాధ్యపడుతుం దన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రంగలో ఉత్తమ ఫలితాలు సాధించిన కేసన వెంకట సుబ్బారావు, రామయ్యలను కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపిఎం మస్తాన్ రావు, పశు వైద్యాధికారి కరిముల్లా, సీసీ శేషగిరిరావు, జిల్లా కార్యాలయం నుండి ఎన్ ఎఫ్ ఏ శ్రీనివాసరావు, ఐ సి ఆర్ పి ఎస్ పాల్గొన్నారు.

## కూలిన పాఠశాల ప్రహరీ



వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలం వేటపాలెం పంచాయతీ పరిధిలోని సర్వోదయ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గోడ ఒక్కసారిగా కూలిపోవడంతో స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. పాఠశాల పక్కనే నివాసం ఉంటున్న ఇంటికల్లోల్లు గోడ కూలిన శబ్దానికి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం, ఈ గోడ గత కొంతకాలంగా ఒకవైపుకు ఒరిగి ఉండగా సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్యం పట్టించుకోలేదని వాపోతున్నారు. ముందుగానే మరమ్మతులు చేపట్టి ఉంటే ఈ ఘటన జరగేదే కాదని అంటున్నారు. గోడ కూలిన సమయంలో దాని పక్కన ఎవరూ లేక పోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ఇది అదృష్టవశాత్తు తప్ప ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. అయితే అదే సమయంలో పిల్లలు లేదా పరిసర ప్రాంత ప్రజలు గోడ సమీపంలో ఉండి ఉంటే పరిస్థితి ఏంటి అనే ఆందోళన వ్యక్తమవుతోంది. పాఠశాల సమీపంలో నివసిస్తున్న ప్రజలు, చిన్నారుల భద్రత దృష్ట్యా ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, కూలిపోయిన గోడను పూర్తిగా తొలగించి నూతనంగా బలమైన గోడను నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు వ్యతిరేకంగా నిరసన




బాపట్ల, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA)ను రద్దు చేస్తూ ఉపాధిని హరించే 'జీ-రామ్-జీ (G-RAM-G)' అనే నూతన బిల్లును లోక్‌సభలో బలవంతంగా ఆమోదింపజేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం బాపట్ల తాసిల్దార్ కార్యాల యం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, కూలీలకు చేసిన ఘోర నమ్మకద్రోహమని, ఇది దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజని తెలిపారు. ఎంఎన్ఆర్ఈజీఏ ఎవరి దయ మీద వచ్చిన పథకం కాదని, అది ప్రజల పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్టబద్ధమైన ఉపాధి హక్కుని తెలిపారు. పని అడిగితే పని ఇవ్వాల్సిందే అనే బాధ్యతను ప్రభుత్వంపై మోపిన చట్టమని, అలాంటి హక్కు ఆధారిత చట్టాన్ని రద్దు చేసి, ఉపాధిని కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా ఇవ్వబడే భిక్షగా మార్చడం ఈ బిల్లులోని అసలు ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు టి కృష్ణమోహన్ సిహెచ్ మంజుధర్ పార్టీ నాయకులు కే శరత్ ఎన్ కోటేశ్వరరావు కే నాగేశ్వరరావు భాస్కరరావు టి సుభాషిని తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞతో ఎదగాలి: ఆర్డీవో

చీరాల, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో చీరాల మండలం విజయనగర్ కాలనీ ఎంపీ యూపీ పాఠశాలలో విద్యార్థులలో రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపొందించేందుకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ ప్రదర్శించారు. విజేతలకు చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులు, కర్తవ్యాలు నిర్దేశించిన గొప్ప గ్రంథమని, విద్యార్థులు చిన్నతనంనుంచే రాజ్యాంగ విలువలను అలవర్చుకోవాలని, చదువుతో పాటు కళలు, క్రీడలు, సృజనాత్మకతలోనూ బహుముఖ ప్రజ్ఞ కలిగి ఉండాలని సూచించారు. చినగంజం మండల తహసిల్దార్ జీవి ప్రభాకర్ డా. బీ.ఆర్. అంబేద్కర్ కృషి మరువలేనిది, అని ఆయన జీవితం విద్యార్థులకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో-ఆర్డినేటర్ వి.భగవాన్ దాస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, బడ్జెట్ వాచ్ చైర్మన్ డేవిడ్ రాజు పాల్గొన్నారు.



## మునిసిపల్ కార్మికులపై లాఠీఛార్జికి సిఐటియు ధర్నా

చీరాల, మేజర్‌న్యూస్: నెల్లూరు మునిసిపల్ కార్మికులపై లాఠీచార్జ్ ఘటనపై సిఐటియు తీవ్ర ఖండన వ్యక్తం చేసింది. శుక్రవారం సిఐటియు నేతలు, మునిసిపల్ కార్మికులు చీరాల మునిసిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎన్. బాబురావు, ఎం. వసంతరావులు మాట్లాడుతూ, కార్మికులు గత 42 రోజులుగా సమ్మె కాలపు వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగ భద్రత వంటి సమస్యల కోసం నిరవధిక ఆందోళనలు నిర్వహిస్తున్నారని, పోలీసుల లాఠీచార్జ్ అమానుషమైన చర్య అని అన్నారు. కార్మికుల హక్కులు కాపాడాలని, జీతాలు చెల్లించాలని, బాధ్యతాయుత పరిష్కారం అందించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నేతలు గుంటగాని ఇమ్మానియెల్, వై. సింగయ్య, గేరా క్రాంతి సాగర్, నాగరాజు, స్వరూప్, భవాని పాల్గొన్నారు.



## అష్ఫాకుల్లా ఖాన్ 93వ వర్ధంతి సభ

చీరాల, మేజర్‌న్యూస్: అల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫా కుల్లా ఖాన్ 93వ వర్ధంతి సభ చీరాల పెద్ద మసీద్ సెంటర్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని షేక్ బాజీ షరీఫ్ అధ్యక్షతననిర్వహించారు. ఎఐబీయస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బి. పరంజ్యోతి మాట్లాడుతూ, అష్ఫా కుల్లా ఖాన్ స్వాతంత్ర్య పోరాటంలో తన ప్రాణాలను త్యాగం చేసిన మొదటి ముస్లిం వీరుడు అని గుర్తు చేశారు. ఆయన త్యాగాన్ని స్మరించి, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం గల సమాజం కోసం ముందుకు నడవాల్సిన అవసరాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటి మార్క్, షేక్ కరీమ్, పఠాన్ కలాం, యస్.యన్. భగత్ సింగ్, గొర్రెపాటి రవికుమార్, డొక్కా డానియెల్, పుల్లయ్య, చుండూరు వాసు, జిలాని, సందాని తదితరులు పాల్గొన్నారు.

## చీరాల-కొత్తపేట రహదారి మరమ్మతులు చేపట్టాలి



చీరల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల-కొత్తపేట ప్రధాన రహదారిలో నిర్మాణ లోపంతో ఏర్పడిన గుంతను పూడ్చడానికి సంబంధిత అధికారులు మీనమేషాలు లెక్కపెడుతు న్నారని, ఈ రహదారి అనునిత్యం రద్దీగా ఉంటుందని పలు కళాశాలలు, విద్యాసంస్థలు, వైద్యశాలలు ఉన్నాయని దళిత బహుజన పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ జిలాని తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# రెండు భారీ పరిశ్రమల ఒప్పందాలు: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల



ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీసుకురావడమే లక్ష్యంతో పరిశ్రమల అభివృద్ధి విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్.తెలిపారు. జిల్లాస్థాయి పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఓత్సాహికులకు వేగంగా అనుమతులు ఇచ్చేలా సింగిల్ డెస్క్ పోర్టల్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానంలో సింగిల్ డెస్క్ పోర్టల్ కు 5,110 దరఖాస్తులు వచ్చాయన్నారు. వివిధ శాఖల ద్వారా 4,931 దరఖాస్తులకు అనుమతులు వచ్చాయన్నారు. మరో 179 దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానంపై నియోజకవర్గ, మండల స్థాయిలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమల అభివృద్ధి విధానంలో వివిధ పరిశ్రమలు స్థాపించిన వారు రాయితీలు పొందడానికి 238 దరఖాస్తులు వచ్చాయన్నారు. పెట్టుబడి రాయితీ, వాణిజ్య పన్నుల రాయితీ, విద్యుత్ రాయితీ, వడ్డీ తిరిగి చెల్లింపుల రాయితీ విధానంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కమిటీ 235 యూనిట్లకు రూ.9.34 కోట్లను రాయితీగా ఇవ్వాలని తీర్మానించి, ఆమోదించింది. ఆమేరకు మంజూరుపై ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నట్లు ప్రకటించింది. సుపరిపాలన వేగంగా కిందకు తీసుకువెళ్లాలని దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలతో బాపట్ల జిల్లాలో రెండు భారీ పరిశ్రమలు స్థాపించడానికి ఒప్పందాలు కుదిరాయని కలెక్టర్ చెప్పారు. దీంతో బాపట్ల జిల్లా రూపు రేకులు మారనున్నాయని కలెక్టర్ చెప్పారు. గాజు ఉత్పత్తి పరిశ్రమ, సౌర విద్యుత్ పలకల ఉత్పత్తి పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు జరిగాయన్నారు. ఆ పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలుగా అనుమతుల మంజూరుకు, సహాయ సహకారాలు అందించాలని అధికారులకు సూచించారు. దీంతో బాపట్ల జిల్లా పర్యాటకారంగా అభివృద్ధి కానుందన్నారు. ఇందుకోసం ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలోని 84 కిలోమీటర్ల తీరం అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, రూపొందించిన ప్రణాళికను రాష్ట్ర ముఖ్యమంత్రికి మంగళవారం నివేదించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం వై రామకృష్ణ, ఎల్ డి ఎం శివకృష్ణ, జిల్లాస్థాయి కమిటీలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలతో నేరుగా మమేకమైన ఎస్సై జనార్దన్

వేటపాలెం, మేజర్‌న్యూస్ : ప్రజలతో నేరుగా మమేకమై గ్రామ సమస్యలను తెలుసుకునే లక్ష్యంతో వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై జనార్దన్ ఆధ్వర్యంలో వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీలో 'పల్లె నిద్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జనార్దన్ పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలో రాత్రి బస చేసి స్థానికుల నుంచి భద్రత, శాంతి భద్రతలు, సామాజిక సమస్యలపై అభిప్రాయాలు సేకరించారు.గ్రామంలో జరుగుతున్న చిన్నపాటి వివాదాలు, అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు నిర్భయంగా సమాచారం అందించాలని ఎస్సై జనార్దన్ కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని సూచించారు. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, రాత్రి వేళల్లో గస్తీ పెంపు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై గ్రామస్తులతో చర్చించారు. పల్లె నిద్ర' కార్యక్రమం వల్ల పోలీస్‌- ప్రజల మధ్య విశ్వాసం మరింత బలపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పంచాయతీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## పల్స్ పోలియోపై అవగాహన

చినగంజాం, మేజర్‌న్యూస్: చినగంజాం మండలం సంతరావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో ర్యాలీని కూడా నిర్వహించారు. సంతరావూరు వైద్యాధికారి డా. కె. కీర్తి సరోజ్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయాలని, తద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులందరూ భాగస్వాములై పల్స్ పోలి యో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్ర మంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు , ఎమ్మార్వో జె. ప్రభాకరరావు, ఎంఎండీఓ కె. ధనలక్ష్మి, ఎంఈఓ బి. అజయ్‌బాబు, హెచ్ఈఓ యు. వెంకటరమణ, శ్రీధర్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ముండ్లమూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్థమైన, సత్వర న్యాయము' అను అంశంపై తెలుగు, ఇంగ్లీషు భాషలలో వకృత్వము, వ్యాసరచన పోటీలు నిర్వహించబడినవి. ఈ పోటీలకు మండలం లోని వివిధ ఉన్నత పాఠశాలల నుండి 43 మంది విద్యార్థులు హాజరైనారు. ఈ పోటీలలో వ్యాసరచన విభాగంలో తెలుగు మీడియం నందు కేజీబీవీ ముండ్లమూరు విద్యార్థిని జి కృష్ణ లావణ్య 9వ తరగతి ప్రథమ స్థానం సాధించగా, ఇంగ్లీష్ మీడియం నందు జడ్.పి.హెచ్.ఎస్ ముండ్లమూరు విద్యార్థి పి నాగ విష్ణువర్ధన్ రెడ్డి 9వ తరగతి ప్రథమ స్థానం పొందారు. వకృత్వపు పోటీల నందు తెలుగు మీడియం విభాగం నుండి కేజీబీవీ ముండ్లమూరు విద్యార్థిని ఎం అనుప్రియ, 8వ తరగతి ప్రథమ స్థానం పొందగా ఇంగ్లీష్ మీడియం విభాగము నందు డి ప్రశాంతి 8వ తరగతి, జడ్పీహెచ్ఎస్ ఉమామహేశ్వరపురం విద్యార్థిని ప్రథమ స్థానం సాధించారు. విజేతలను ఎంఈఓ షేక్ కాలేషావలి, ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలు పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

## 17వ విడత సామాజిక తనిఖీ పూర్తి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వేటపాలెం మండలంలో 17వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ తనిఖీ కోసం సామాజిక తనిఖీ బృందం 24-11-2025న మండల కార్యాలయానికి చేరుకుని, 1-4-2024 నుంచి 31-3-2025 వరకు మండలంలో అమలైన పనులపై సమగ్రంగా పరిశీలన చేపట్టింది.ఈ కాలంలో మండలంలో మొత్తం 710 పనులు (ఎన్‌రెగ్స్%-%629, పీఆర్%-%76, అటవీ శాఖ%-%5) అమలైనట్లు గుర్తించారు. వీటిపై మొత్తం రూ.7,08,16,804/- వ్యయం జరిగినట్లు సామాజిక తనిఖీ నివేదికలో పేర్కొన్నారు. పనుల అమలు విధానం, నాణ్యత, వ్యయ వివరాలు, లబ్ధిదారుల హాజరు తదితర అంశాలను బృందం క్షుణ్ణంగా పరిశీలించింది.సామాజిక తనిఖీ ముగింపు సందర్భంగా శుక్రవారం (19-12-2025) ఉదయం 11 గంటలకు మండల కార్యాలయ ప్రాంగణంలో ప్రజా వేదిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా డిడబ్ల్యూఎంఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. విజయలక్ష్మి హాజరయ్యారు. ఆమెతో పాటు హెచ్‌ఆర్ మేనేజర్ చంద్రశేఖర్, జేఎక్యూసీ సతీష్, ఏఓ శ్రీదేవి, ఎస్ఆర్‌పీ తిరుమలేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ నివేదికలను, ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలు, ఫిర్యాదులను అధికారులు పరిశీలించారు. ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి చైతన్య మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బదిరుల ఆశ్రమ పాఠశాలలో అద్దంకి మండల విద్యాశాఖాధికారి-2 కే. వి. శ్రీనివాసరావు చే సానిటరీ నాప్కిన్ ఇన్సినేరేటర్ ను బ్యాంకు విశ్రాంత ఉద్యోగి బాబురావు పాఠశాల నిర్వాహకులు కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అద్దంకి మండల విద్యాశాఖ అధికారి-2 కె. వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని అప్పుడే విజయానికి చేరువ అవుతారని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, విద్యార్థులు కష్టపడి చదువుకొని ప్రభుత్వం కల్పించిన అవకాశాలు వినియోగించుకొని ఉన్నత స్థితిలో ఉండాలని తెలిపారు.మరియు బాబురావు మాట్లాడుతూ ఈ పాఠశాల లోని విద్యార్థినులకు అవసరమైన శానిటరీ నాప్కిన్ ఇన్సినేరేటర్ ను అందించటం తనకు సంతోషకరంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఎల్లవేళలా తమ కుటుంబ సహకారం ఈ పాఠశాలకు ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహకురాలు పూనూరి ఆరోగ్యం,ప్రిన్సిపల్ సురేంద్రబాబు సిబ్బంది రమేష్,నవీన్,ధైర్యం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు దుద్దుకూరులో ఉచిత పశువైద్య శిబిరం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మం డలం దుద్దుకూరు గ్రామంలో శనివారం ఉచిత పశువైద్యశిబిరం జరుగుతుందని ఏ.డి.ఏ డాక్టర్ నల్లూరి వెంకట భార్గవ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సౌజన్యంతో దుద్దుకూరు గ్రామీణ పశువైద్యశాల ఆవరణలో ఈ శిబిరం జరుగుతుందన్నారు. ఉదయం 8 గంటల నుండి శిబిరం ప్రారంభమవుతుందన్నారు. శిబిరంలో పశువులను తీసుకువచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని వెంకట భార్గవ కోరారు.



## భవిత కేంద్ర దివ్యాంగులకు నూతన వస్త్రాలు దాతలు బహుకరణ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లి భవిత కేంద్ర దివ్యాంగులకు మండల పరిధిలోని రెడ్డిపాలెం గ్రామానికి చెందిన దాత అయినా ముప్పూరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో దివ్యంగా విద్యార్థులకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఐడి కోఆర్డినేటర్ ఎంవిజి సంజీవరావు పేర్కొన్నారు. గురువారం ఈ కార్యక్రమం చేపట్టడం భవిత విద్యార్థులకు దృష్టి పెట్టడం వాళ్ళ అదృష్టం అన్నారు దాత అయిన దాత అయిన ముప్పూరి విజయలక్ష్మి భవిత కేంద్ర విద్యార్థులకు నూతన వస్త్రాలు ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు పాఠశాల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపినట్లు అదేవిధంగా దాతలు ఇంకా ఎవరైనా ఉంటే ఈ విద్యార్థుల పట్ల దృష్టి పెట్టి ఆదుకోవటం గొప్ప అవకాశం అని మరోసారి గుర్తు చేశారు. దాతలు సహకారం ఉంటేనే పాఠశాల కూడా అభివృద్ధికి ఉంటాయని అదే విధంగా దివ్యాంగులపై సహాయం చేయడం ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేకంగా అభినందనీయమని సంజీవరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు వీరి వెంట నరసయ్య ఉన్నారు.



## సిసి డ్రెయిన్‌ను పరిశీలించిన ఎంపిడివో

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తూమాడు గ్రామంలో పిఎమ్ ఏ జె వై పథకం కింద మంజూరైన సీసీ డైన శుక్రవారం ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పరిశీలించారు ఈ నిర్మాణ పనులు నాణ్యతతో లోపించకుండా చేపట్టాలన్నారు చేసే పని గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధముగా చేపట్టాలన్నారు పనికి సంబంధించి మెటీరియల్ నాణ్యతతో ఉండాలని ఆయన సూచించారు వీరి వెంట పంచాయతీరాజ్ ఎఈ శేషగిరిరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు తోక వెంకటేశ్వర్లు, బోరింగ్ మెకానిక్ గురుమూర్తి పాల్గొన్నారు.

# మీ డబ్బు-మీ హక్కు ప్రత్యేక శిబిరం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోలా వాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లో సొమ్ము సరైన పత్రాలు తీసుకొచ్చి సొమ్ములు తీసుకుని వెళ్లాలి –బాపట్ల జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ కృష్ణ శుక్రవారం తెలిపారు బాపట్ల జిల్లాలో వివిధ బ్యాంకుల్లో ఉన్న వ్యక్తిగత ప్రభుత్వ సంస్థాపనమైన ఖాతాలు 1,80,832. ఆ ఖాతాల్లో ఉన్న సొమ్ములు అక్షరాలా రూ. 33.90 కోట్లు. పైగా ధనం వివిధ బ్యాంకుల్లో ఉన్నాయని వాటిలోఈ ఆర్థిక సంవత్సరంలో మోతం 3 కోట్లు క్లియర్ చేయగా ఈ క్యాంపైన్ లో 2 కోట్లు క్లియర్ అయ్యాయి. వాస్తవానికి పదేళ్లకు పైగా లక్షలాది ఖాతాల్లో లావాదేవీలు జరగడం లేదన్నారు. బ్యాంక్



డిపాజిట్లు, ఎల్ఐసి పాలసీలు షేర్స్, మ్యూచువల్ ఫండ్స్ ఉన్న సొమ్మును తిరిగి పొందవచ్చునన్నారు. ఈ ఖాతాలకు సంబంధించిన వ్యక్తులు, సంస్థల ప్రతినిధులు సరైన ధ్రువపత్రాలతో వచ్చి ఈ–కేవైసీ (e-KYC) పూర్తి చేసి, తమ సొమ్ములను తీసుకువెళ్లాలని ఇటీవల సూచించారు. పౌరులు మత పేరున ఉన్న క్లెయిమ్ చేయని, మరిచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించిందని, దేశవ్యాప్తంగా “మీ డబ్బు – మీ హక్కు” నినాదంతో భారత ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. పదేళ్లు అంతకుమించి లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లో సొమ్మును బ్యాంకులు తిరిగి ఇచ్చేస్తున్నాయని ఇటీవల వెల్లడించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. బాపట్ల శాఖలో 2.08 కోట్ల రూపాయలు ఉన్నాయి. దీనిలో నుండి ఈ శాఖ ఈ ఆర్థిక సంవత్సరంలో 56.96 లక్షల రూపాయల, ప్రచార కాలంలో 37.33 లక్షల రూపాయలు క్లియర్ చేసింది.



## బస్టాండ్‌లో ప్లాట్‌ఫారాలు పెంచి ప్రహరీ ఏర్పాటు చేయాలి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ నందు వినియోగదారుల సంఘం సమావేశం మార్కాపురం డిపో మేనేజర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది మార్కాపురం జిల్లాగా ఏర్పడిన కారణంగా ప్లాట్ ఫాములు పెంచి సిసి రోడ్లు, చెట్లు పెంచి ప్రహరి గోడలు నిర్మించాలని కోరడమైనది డిపో మేనేజర్ స్పందిస్తూ కాంపౌండ్ వాల్ సీసీ రోడ్లు శాంక్షన్ అయినాయని త్వరలో నిర్మిస్తామని తెలియజేయడం జరిగింది ప్రయాణికులు కొందరు ఆర్టీసీ సిబ్బంది ఆర్టీసీ బస్టాండ్ లో పోలీస్ పహారా అవసరమని నా దృష్టికి తీసుకురాగా వెంటనే మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు దృష్టికి తీసుకువెళ్లగా త్వరలో కానిస్టేబుల్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు ప్రయాణికుల సమస్యల పట్టణ స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను ఈ కార్యక్రమంలో ప్రయాణికుల సంఘం అధ్యక్షులు ఓరుగంటి మల్లి ఆర్ కేజీ నరసింహ భాస్కర్ బిజెపి నాయకులుస్థానికమ్మ వెంకటేశ్వర రెడ్డి సాలిమడుగు వెంకటేశ్వర రెడ్డి ఆర్టీసీ సిఐ తదితర సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.



## ఇంకొల్లులో సమీక్షా సమావేశం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: పాడిపశువులకు ప్రభుత్వ సహకారం మరువలేనిదని ఇంకొల్లు ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ నల్లూరి వెంకట భార్గవ పేర్కొన్నారు. ఇంకొల్లు ఏరియా పశు వైద్యశాలలో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కృత్రిమ గర్భధారణలో నూతనంగా ప్రారంభించిన లింగనిర్ధారణ వీర్యం (ఎస్.ఎస్.ఎస్) గురించి పశు వైద్యులకు, గోపాలమిత్రులకు అవగాహన కల్పించారు. ఎస్.ఎస్.ఎస్ విధానం వలన 99 శాతం మేలు జాతి ఆడ దూడలు జన్మిస్తాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని పశు పోషకులకు ఈ అంశంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో పశువైద్యులు డాక్టర్ ఎస్.రవికుమార్, డాక్టర్ టి.అనూష, డాక్టర్ ఎం.మురళీకృష్ణ, గోపాలమిత్రలు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: క్రిస్మస్ అంటే సంతోషకరమైన పండుగ అని, ప్రభువైన యేసుక్రీస్తు భూమి మీదకు రక్షకునిగా విచ్చేసిన శుభ ఘడియలకు సంకేతం అని వివేకా సర్వీసెస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ అన్నారు గురువారం రాత్రి బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి లోని వివేకా సర్వీసెస్ సొసైటీ ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వివేక కార్యదర్శి అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ.. గత రెండు దశాబ్దాలుగా వివేకా సర్వీసెస్ సొసైటీ సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తూ మతసామరస్యాన్ని, పరమత సహనాన్ని, పరమతం పట్ల గౌరవాన్ని వర్తమానతరంలో మరియు భావితరంలో నింపేలా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. ఏసుక్రీస్తు బోధనల సారాన్ని ప్రతి మానవుడు గ్రహించి అర్థం చేసుకొని తమ జీవితాన్ని శాంతి యుతంగా ఆనందకరంగా జీవించాలని ఈ



సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వివేకా సర్వీసెస్ సొసైటీ అధ్యక్షులు ఎన్వివి నాగరాజు చేతులమీ దుగా క్రిస్మస్ కేకును కత్తిరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళ్ళం హరినాథ్ రెడ్డీ , చాపల సుబ్రమణ్యం, సహకార సంఘాల నాయకులు మువ్వ లక్ష్మి సుభాషిణి, ఆకురాతి పద్మిని దేవి, తరిగోపుల అమరేశ్వరి మరియు వివేకా విద్యాశ్రం హైస్కూల్ డైరెక్టర్ పోతురాజు, వివేక డైరెక్టర్ ప్రేమ్ కుమార్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చీరాల ఫాస్టర్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

చీరాల మేజర్‌న్యూస్: చీరాల లో ఫాస్టర్స్ ఆధ్వర్యంలో, ఇవాంజిలిస్ట్ మద్దతుతో ఘన క్రిస్మస్ వేడుకలు శుక్రవారం సాయంత్రం గడియారస్తంభం సెంటర్‌లో నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో ప్రాంతీయ ప్రజలు, కుటుంబసభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య



ప్రత్యేకంగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేశారు. పేదలకు దుప్పట్లు రగ్గులు ఎమ్మెల్యే కొండయ్య చేతుల మీదుగా పంపిణి చేశారు. ప్రతి ఒక్కరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ ఏసు క్రీస్తు చూపిన ప్రేమ, కరుణ పాఠాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అనుసరించాలని ప్రోత్సహించారు. ఆయన, ఈ పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం మరియు ఐక్యతను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రాజా సిల్వన్, పి. ఎలీషా రెడ్డి, రత్నరాజు, గరపాటి పుష్పరాజ్, దేవర పల్లి రంగారావు టీడీపీ పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, కౌన్సిలర్ సలూరి సత్యానందం, తదితరులు పాల్గొన్నారు

## స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పించిన అశోక్‌బాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: చావలి గ్రామం కొత్తపాలెం లో గాజుల సుబ్బారావు సతీమణి స్వరాజ్యం అనారోగ్యం తో మృతి చెందిన సందర్భంగా పెద్దఖర్మ కు హాజరై నివాళులు అర్పిస్తున్న వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వైస్సార్సీపీ అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గాజుల మోహన్,మండల కన్వీనర్ డాది సుబ్బారావు,పార్టీ సీనియర్ నాయకులు గాజుల వెంకట కృష్ణారావు,వేమూరు మాజీ పిఎసిఎస్



చైర్మన్ గాజుల భాను ప్రకాష, సోమారౌతు పాండురంగరావు,సుగ్గన మల్లేశ్వరావు మరియు పార్టీ నాయకులు..హాజరై నివాళులర్పించారు.

## నేడు విద్యుత్తు అంతరాయం

రాచర్ల, మేజర్‌న్యూస్: శనివారం ఉదయం 10గంటల నుండి 13:00 గం.ల వరకు క్రింద తెలిపిన సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. రాచర్ల మండలంలోని ఆకవీడు సబ్ స్టేషన్, జెపి చెరువు సబ్ స్టేషన్, రాచర్ల సబ్ స్టేషన్, అనుమలవీడు సబ్ సబ్ స్టేషన్, మేడం వారి పల్లె సబ్ స్టేషన్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే బిట్టగుంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ ప్రసన్న కాలభైరవ స్వామి ఆలయంలో శుక్రవారం బహుళ అమావాస్య సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆలయ అర్చకులు తెలిపారు. పూజల అనంతరం వచ్చిన భక్తులందరికీ జి.వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు వచ్చిన భక్తులందరికీ భోజన సదుపాయం కల్పించడం జరిగినట్టు నిర్వాహకులు తెలిపారు. కాలభైరవ స్వామి పూలతో ప్రత్యేకంగా ఘనం చేపట్టినట్టు ఆయన తెలిపారు.



## ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం



చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో సీపీఎం నాయకులు శుక్రవారం తెల్ల గాంధీ విగ్రహం వద్ద కేంద్రం ఉపాధి హామీ చట్టానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసారు. సీపీఎం చీరాల ప్రాంతీయ కమిటీ కార్యదర్శి ఎన్ బాబురావు తెలిపారు, కేంద్ర ప్రభుత్వం చట్టంలోని నిధుల కేటాయింపు, పనిదినాల హక్కులను పరిమితం చేస్తూ చట్ట స్ఫూర్తిని దెబ్బతీస్తోందని,తాజా మార్పుల ప్రకారం కేంద్రం నిధులను 90% నుంచి 60%కి తగ్గించి, మిగిలిన భారం రాష్ట్రాలపై మోపుతోంది. పూర్వపు చట్టం ప్రకారం ప్రతి వ్యక్తికి సంవత్సరానికి 100 రోజుల పని హక్కు ఉండగా, కేంద్రం తాజా నోటిఫికేషన్ ద్వారా ఈ హక్కును పరిమితం చేస్తున్నది అని,సీపీఎం నేతలు ఈ మార్పులను వెనక్కి తీసుకోవాలని, పాత పద్ధతుల్లోనే కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యతతో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సీపీఎం సభ్యులు ఎం.వసంతరావు, జి.ఇమాన్యుల్, పి.శ్రీనివాసరావు, డి.మోషే, యు.సాంబయ్య, రాంబాబు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## అమర జవాన్ శ్రీనివాసరావు సేవలు అజరామరం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భారతదేశ సరిహద్దుల్లో అహర్నిశలు సేవలందించి ఆశువులు బాసిన వీర జవాన్ శ్రీనివాసరావు సేవలు అజరామజర మని వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని ఐలవరం గ్రామంలో అమర జవాన్,భారత ఆర్మీ సైనికుడు గాలి శ్రీనివాసరావు గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొని, వీర సైనికుడి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమర జవాన్ గాలి శ్రీనివాసరావు త్యాగాన్ని స్మరించుకుంటూ,దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికులు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎమ్మెల్యే ఆనందబాబు పేర్కొన్నారు. వారి త్యాగ స్ఫూర్తి భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల పరిధిలోని కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డులో వచ్చిన మార్కులపై అవగాహన

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఇంటర్ విద్యా శాఖాధికారి శ్రీ జి. కె జుబేర్ అధ్యక్షతన బాపట్లలోని %వీ ా =% కళ్యాణ మండపంలో శుక్రవారం జిల్లా లోని అన్నీ మేనేజ్మెంట్ కళాశాల ల సిబ్బందితో ఈ సంవత్సరం ఇంటర్ బోర్డు లో వచ్చినటువంటి మార్పులు, పరీక్షా విధానంలో వచ్చిన మార్పులు గురించి అవగాహన కల్పించారు. దీనికి బోర్డు నుండి రిసోర్స్ పర్సన్ గా పి.రేఖా రాణి జిల్లా లోని అన్నీ కళాశాల ల సిబ్బందితో నూతన సిలబస్, పాస్ మార్కుల వివరాలు వచ్చే సంవత్సరం పరీక్షా విధానం లోని మార్పుల గురించి స్పష్టం గా తెలియ చేయడం జరిగినది. జిల్లా ఇంటర్ విద్యా శాఖాధికారి జి. కె. జుబేర్ మాట్లాడుతూ నూతన విద్యా విధానానికి అనుకూలంగా జిల్లా లోని అన్నీ కళాశాలల లో కూడా మార్పులు జరగ వలసినదిగా తెలియ జేయడం అయినది. ఈ సమావేశంలో మార్టూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ డి. వి. శ్రీనివాసరావు గారు మరియు కావూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎల్. కోదండ రామ్ గారు తమ సందేశాన్ని అందించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఉజ్వల యోజన పత్రాలు పంపిణీ చేసిన బిజెపి నేతలు

దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక దొనకొండ సాదియా ఇండియన్ గ్యాస్ ఆఫీస్ నందు ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద అర్హత పొందిన మహిళలకు దొనకొండ మండల బిజెపి మాజీ అధ్యక్షులు రోడ్ల వెంకట్రావు పంపిణీ చేశారు. వెంకట్రావు మాట్లాడుతూ ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి మహిళల కోసం కట్టెల పొయ్యితో వంటా చేసుకోవడం వల్ల పొగ బారిన పడుతున్నారని ఎన్నో అనారోగ్యాలకు గురవటం గుర్తించి ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా అర్హులైన ప్రతి ఒక్క పేద మహిళకు ఉచితంగా నిండు సిలిండర్, గ్యాస్ స్టవ్, రెగ్యులేటర్, ఉచితంగా ఇవ్వడం దీనిని మండలంలోని ప్రతి ఒక్క పేద మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఓబీసీ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, సాదియా ఇండియన్ గ్యాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.






## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి: ఎంపిడివో

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గుడిపాటిపల్లి సచివాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డిగారి గంగాధర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని సచివాలయ సిబ్బంది సర్వేలన్నీ త్వరగా పూర్తి చేయాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సచివాలయానికి వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అక్కడికి వచ్చిన అర్జీదారులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుడిపాటి పల్లి ఎస్సీ కాలనీకి చెందిన ఒక వ్యక్తి ప్రభుత్వ బోరును అక్రమంగా వినియోగించు కుంటున్నాడని తెలుసుకున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ అక్కడికి వెళ్లి బోరును అక్రమంగా వినియోగించుకుంటున్న వ్యక్తిని హెచ్చరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బోర్లు గానీ, బావులు, చేతి పంపులు అక్రమంగా వినియోగించుకొని దుర్వినియోగం చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమంగా వినియోగించుకుంటున్న బోరును రేపటిలోగా ప్రజల వినియోగంలోకి తేవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డి గంగాధర్, డిప్యూటీ ఎంపీడీవోలు రాంప్రసాద్, జనార్దన్ రావు సచివాలయ సిబ్బంది బోర్ మెకానిక్ మునిరాజ్ పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ఇంగ్లీషు మెటీరియల్స్ పంపిణీ



కొండేపి,మేజర్‌న్యూస్: పదవతరగతి విద్యార్థిని విద్యార్థులకు వందరోజులు యాక్షన్ ప్లేన్‌లో భాగంగా శుక్రవారం ఆంగ్ల సబ్జెక్టు మెటీరియల్‌ను పాఠశాల ఉపాధ్యాయులు తంగెళ్ళ చంద్రశేఖరరావు ఇంచార్జి ప్రధానోపాధ్యాయుని సమక్షములో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎండ్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు వందరోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా కష్టపడి అంకితభావంతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆయా సబ్జెక్టుల్లో ఎదురయ్యే సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 21న ఒడిశా గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు ఒంగోలుకు రాక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒడిశా గవర్నర్ డా.కంభంపాటి హరిబాబు ఈనెల 21వ తేదీ ఒంగోలు వస్తున్నారు. స్థానిక విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్ లో జరిగే 'జనమంచి గౌరీ శంకర్ యువ పురస్కార్' కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగానికి సమాచారం అందింది. విఐపి పర్యటన దృష్ట్యా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు.

## నేడు గ్రామ పంచాయతీ ఆదాయం పెంపుపై శిక్షణ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ నందు నేడు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు గ్రామపంచాయతీలలో స్వంత వనరుల ద్వారా వచ్చే ఆదాయాన్ని మెరుగుపరచడం కోసం శిక్షణ కార్యక్రమం జరుగుతుంది అని ఎంపీడీఓ పి.అజిత తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ రెవెన్యూ కార్యదర్శులు, శిక్షణ కార్యక్రమంకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె తెలిపారు.

## లేబర్ కోడ్స్ అమలు రద్దు చేయాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను పురస్కరించుకొని శుక్రవారం కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో కార్మిక, కర్షక సదస్సును రాయల మాలకొండయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్ అమలు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు. కార్మికుల, కర్షకుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని లేకుంటే పోరాటాలు ఉధృతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా నాయకులు పిల్లి తిప్పారెడ్డి, బడుగు వెంకటేశ్వర్లు, పి.మహేష్, నాయకులు పి నరేంద్ర, ఏడుకొండలు, ఓబయ్య, యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కేరళ హైస్కూల్ క్రీడోత్సవాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని కోటవీధిలోని కేరళా హైస్కూల్ వారి క్రీడాదినోత్సవ వేడుకలు శుక్రవారం నగరంలోని సెయింట్ థెరిసా హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రెవరెండ్ ఫాదర్ డి. ఎస్ పాల్ విద్యార్థుల క్రీడా పోటీలను షాట్ పుట్ విసిరి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, స్నేహభావం పెంపొందుతుందని, గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని వివరించారు. విద్యార్థులు క్రీడలు, చదువుల్లో మంచి ప్రతిభ కనబర్చి తర్వాత పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ క్రీడాదినోత్సవ వేడుకలు 19, 20 తేదీల్లో నిర్వహించబడతాయి. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ సిబి మైఖేల్, ఫిజికల్ డైరెక్టర్ వెంక్రటావు, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రానైట్ లారీల తనిఖీ

బల్లికురవ, మేజర్‌న్యూస్: స్థానిక గ్రానైట్ క్వారీల నుండి కృష్ణపట్నం పోర్టుకు తరలిస్తున్న రెండు గ్రానైట్ లారీలను శుక్రవారం రాత్రి బాపట్ల ప్రాంతీయ రవాణా శాఖ అధికారి రంగారావు తనిఖీ చేశారు. డ్రైవర్ల లైసెన్సులు, గ్రానైట్ రవాణాకు సంబంధించి టాక్స్ చెల్లింపులు తదితర అంశాలను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. బల్లికురవ, అద్దంకి రహదారిలో స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఈ వాహనాలను ఆయన తనిఖీ చేశారు. అదేవిధంగా అద్దంకి, పంగులూరు, బల్లికురవ ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రవాణా చేసే వాహనాలను నమోదు చేసే ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

## ఎస్టీలకు ప్రత్యేక పంచాయతీపై తీర్మానం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొత్తపట్నం మేజర్ పంచాయతీలో దాదాపు 6000 ఓట్లు ఉండగా అందులో కేవలం ఎస్టీలో 1200 పైగా ఉన్నట్లు సమాచారం. ఒకే సామాజిక వర్గానికి చెంది 500 ఓట్లు పైగా ఉన్న వాటిని ప్రత్యేక పంచాయతీలుగా బై ఫర్గేషన్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు అందులో భాగంగా కొత్తపట్నం లోని చాకిరేవు మెట్ట, దంకన్ దొరకాలని దంకన్ తోట యానాది కాలనీ లలో సుమారు 1200 పైగా ఓట్లు ఉన్నాయి అందువలన గ్రామ సర్పంచ్ మా కాని వెంకట శ్రావణి అధ్యక్షతన ఎస్టీలకు ప్రత్యేక పంచాయతీగా విడగొట్టడానికి గ్రామ సభ నిర్వహించారు దీనికి సంబంధించి మూడు కాలనీ వాసులు 161 మంది హాజరయ్యారు. మీ గ్రామ సభ తీర్మానాన్ని డీఎల్పీఓ డిపిఓ జిల్లా కలెక్టర్కు నివేదిక పంపిస్తామని తదనంతరం పంచాయతీరాజ్ కమిషనర్ వద్దకు వెళ్లి తిరిగి వచ్చిన తర్వాతే మాత్రమే ప్రత్యేక పంచాయతీగా ఆమోదం పొందుతుందని ఎంపీడీవో వివరించారు. మరికొందరు గమల్లపాలెం పంచాయతీ నుండి వజ్జిరెడ్డిపాలెం పంచాయతీగా విడిపోయిన తర్వాత అభివృద్ధి ఎలా జరిగిందో పరిశీలించి, తమ నిర్ణయాలు చెప్పాలని సూచించారు. ఈ గ్రామ సభకు డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాలకృష్ణమూర్తి ఉప సర్పంచ్ పురిని గోపి, గ్రామఅభివృద్ధి అధికారి సంపత్ కుమార్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజ నిర్దేశకులుగా మారాలి

### విశ్రాంత సమాచార శాఖ కమిషనర్ హీరాలాల్ సమారియ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేటి విద్యార్థులు భవిష్యత్తు సమాజానికి నిర్దేశకులుగా మారాలని రాష్ట్ర విశ్రాంత సమాచార శాఖ కమిషనర్ హీరాలాల్ సమారియా పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం ఒంగోలు పట్టణంలోని విష్ణుప్రియ కన్వెన్షన్‌లో ఏబీవీపీ 44 రాష్ట్ర మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగించారు. సమారియా మాట్లాడుతూ దేశం సాంకేతిక పురోగతితో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచ దేశాలలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారతదేశానికి సొంతమైంది అని పేర్కొన్నారు. ఈ దేశంలో యువత చాలా శక్తివంతంగా, పెద్ద సంఖ్యలో ఉందని వారంతా తమ సాంకేతిక నైపుణ్యాలతో, దేశం పట్ల నిబద్ధతతో పనిచేయడం ద్వారా దేశ పురోగతికి సారథులుగా కావాలని ఆకాంక్షించారు. నేటి యుగంలో దేశంలోని మారుమూల పల్లెల్లో సహ అనేక ప్రాంతాల్లో సాంకేతిక విప్లవం కొనసాగుతుందన్నారు. విద్యార్థి పరిషత్ కార్యకర్తలుగా మీరంతా దేశం కోసం పరిశ్రమించాలని, ఆర్థిక పురోభివృద్ధిలో సమిధలుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ సహ సంఘటన కార్యదర్శి బాలకృష్ణ, స్వాగత సమితి అధ్యక్షులు రమణారెడ్డి, కార్యదర్శి హనుమంతరావు, ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి గోపి తదితరులు ప్రసంగించారు.

## భూసార పరీక్షా ఫలితాల కార్డుపై అవగాహన

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని హనుమంతాపురం, లింగంగుంట్ల, కొండారెడ్డిపల్లి, హనుమంతునిపాడు గ్రామాల్లో భూసార పరీక్షా ఫలితాల కార్డుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించినారు. డి. ఆర్. సి. వ్యవసాయాధికారి వి. వి. శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డు మరియు నేల ఆరోగ్యం గురించి వివరించి వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సేంద్రియ మరియు జీవన ఎరువుల ప్రాముఖ్యత, వాటి వాడకం, పంట అవశేషాలను కాల్చడం వలన కలిగే నష్టాలు గురించి వివరించారు. మండల వ్యవసాయాధికారి వి. రవికుమార్ వ్యవసాయ పథకాలు గురించి వివరించారు అనంతరం నేల ఆరోగ్యం, భూసార పరీక్ష విధానం ఫలితాల వివరణ, సమస్యాత్మక భూములను బాగు చేయుట జీవన ఎరువుల గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ యా గ్రామాల వి.ఎ.ఎ, రైతులు పాల్గొన్నారు.